ప్రజాశక్తి

సోమవారం 27 జనవరి 2025 8 పేజీలు

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు



వికసిత భారత్ లక్ష్యంగా ముందుకు..

పది సూత్రాల అమలకు పెద్దపీట - గణతంత్ర దినోవత్సంలో కలెక్టర్ ఒ.ఆనంద్

మాట్లాడుతున్న కలెక్టర్ ఓ ఆనంద్

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

వికసిత భారత్ లక్ష్యంగా ముందుకు సాగాలని, పది సూత్రాల అమలు చేయడానికి ప్రతి ఒక్కరూ దీక్షతో పనిచేయాలని కలెక్టర్ ఒ. ఆనంద్ అన్నారు. ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా నెల్లూరు పోలీసు కవాతు మైదానంలో ఆయన జాతీయ జెండాను ఎగురవేశారు. పోలీసు గౌరవ వందం స్వీకరించారు. శాంతిపావురాలు గాలిలో ఎగురవేశారు. ఆనంతరం కలెక్టర్ ఆనంద్ మాట్లాడుతూ స్వర్ణాంధ్ర విజన్ ప్రణాళికలోని పది సూత్రాలైన పేదరిక నిర్మూలన, ఉపాధి, నిపుణులైన మానవ వనరుల అభివృద్ధి, నీటి భద్రత, వ్యవసాయ సాంకేతికత, గ్లోబల్ బెస్ట్ లాజిస్టిక్స్, ఇంధన ఆదా, ఉత్పత్తి పరిపూర్ణత, స్వచ్ఛ ఆంధ్ర, డీప్ టెక్నాలజీల లక్ష్య సాధనకు కృషి చేస్తామన్నారు. జిల్లాలోని వివిధ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల ప్రగతిని వివరించారు. పి.ఎం.కిసాన్ పథకం కింద అర్హులైన 1,67,240 మంది రైతు కుటుంబాలకు 6 వేల రూపాయలు చొప్పున 66.75 కోట్ల రూపాయలు రైతుల ఖాతాల్లో జమచేస్తామన్నారు. అదేవిధంగా 561 రైతు సేవ కేంద్రాల ద్వారా 19,210 నాణ్యమైన వరి, వేరుశనగ, పెసర, మినుము విత్తనాలను సుమారు 6 కోట్ల 78 లక్షల రూపాయల సబ్సిడీతో 24,800 మంది రైతులకు అందించామన్నారు. నీటి వినియోగదారుల సంఘ ఎన్నికలు నిర్వహణ ద్వారా 4,048 మంది టీసీలు, డిసీలు, పిసీలుగా ఎన్నికయ్యారన్నారు. 424 వ్యవసాయ ఫీడర్ల ద్వారా రెండు లక్షల నాలుగు వేల మంది వ్యవసాయ వినియోగదారులకు పగటిపూట తొమ్మిది గంటల ఉచిత విద్యుత్తు సరఫరాకు సబ్సిడీ కింద 397.62 కోట్ల రూపాయలను చెల్లించామన్నారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకష్ణన్ విద్యార్థి మిత్ర పథకం ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 1,72,000 మంది విద్యార్థులకు 45 కోట్ల 40 లక్షల రూపాయలతో 8 రకాల వస్తువులను స్టూడెంట్ కిట్స్ రూపంలో సరఫరా చేశామన్నారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజన పథకం కింద 1,52,000 మంది విద్యార్థులకు 34 కోట్ల 54 లక్షల రూపాయల వ్యయంతో పౌష్టికాహారాన్ని అందిస్తున్నామని, ▶ 2లో

నేటి నుంచి 'సింహపురి' సాంస్కృతికోత్సవాలు ▶ 8లో

మహాసభలకు ముస్తాబు ▶ 8లో

నెల్లూరు ప్రగతిలో సిపిఎం కీలక పాత్ర ▶ 5లో

నెల్లూరులో మహత్తర భూపోరాటాలు..!

◆10 వేల ఎకరాలు చెరువు పోరంబోకు భూములు

◆10 వేల ఎకరాల బంజరు భూములు పేదలకు పంపిణీ

◆కమ్యూనిస్టుల భూ పోరాటం ఆర్థిక స్థితిగతులు మార్చేసింది..

గాలంకి తిరుపాలు (ఫైల్)

నెల్లూరు జిల్లా భూ పోరాటానికి మహోన్నత చరిత్ర ఉంది.. ఎర్రజెండా చేతబూని పేదలు భూములు సాధిం చుకున్నారు. ఒకటి కాదు...రెండు కాదు..ఏకంగా 20వేల ఎకరాలు నిరుపేదలకు కమ్యూనిస్టులు ప్రధానంగా సిపిఎం నాయకులు పంపిణీ చేశారు. ఇది చరిత్ర.1975లో జరిగిన ఈ పోరాటం ప్రత్యేకమైంది. భూస్వాములు దాడులు, పోలీసుల నిర్బంధాలు, పోలీసుల కాల్పులు, జైలు జీవితాలు, ప్రాణాలు కోల్పోయాయి. చేతులు కోల్పోయారు. ఇలా ఎన్నో నిర్బంధాలను ఎర్ర జెండా నీడలో పేదలు ఎదిరించి నిలబడ్డారు. విజయం సాధించారు. సెల్లూరు జిల్లాలోని చెరువు లోతట్టు పోరంబోకు భూములు 10 వేల ఎకరాలు, మరో 10 వేల ఎకరాలు బంజరు భూములను పేదలకు పంపిణీ చేశారు. భూమి ద్వారానే పేదలు ఆర్థికాభివృద్ధి సాధిస్తారని చెప్పడానికి ఇది ఒక నిదర్శనం. నేడు అనేక గ్రామాల్లో పేదలు ఆ భూములు సాగుచేసుకొని జీవనం సాగిస్తున్నారు..

వడ్లపూడి రమణమ్మ(ఫైల్)

గాలంకి తిరుపాలు స్థూపం

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

నెల్లూరులో జరిగిన భూ పోరాటం ప్రపంచ దృష్టిని ఆక ర్షించింది. యల్లాయపాళెం, సోమ రాజుపల్లి, పెనుబల్లిలో జరిగిన వీరోచిత భూ పోరాటం ఎర్రజెండా ప్రత్యేకతను తెలియజేస్తుంది. 1973లో భూ సంస్కరణలు చట్టం చేశారు. 1975లో అమల్లోకి తీసుకొచ్చారు. ప్రభుత్వానికి కాకి లెక్కలు చూపించి, భూస్వాములు బురిడికొట్టించారు. నెల్లూరు జిల్లాలోని భూముల వివరాలను సిపిఎం నాయకులు స్వీ కరించారు. వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో జక్కా వెంకయ్య, చిట్టేటి రమణారెడ్డి, టిపి భానురాజు తది తరులు జిల్లా వ్యాపితంగా భూ స్వా ముల చేతుల్లోని భూముల వివ రాలు తెలుసుకున్నారు. స్వాతంత్ర్య ఉద్యమ కాలంలోనే వెంకటగిరి ▶ 2లో

రాజ్యాంగ వ్యవస్థలను ధ్వంసం చేస్తున్న బిజెపి

ప్రముఖ న్యాయవాది సుంకర రాజేంద్రప్రసాద్

ప్రతిజ్ఞ చేస్తున్న నాయకులు

ప్రజాశక్తి-నెల్లూరు

ఫిబ్రవరి 1,2,3 తేదీల్లో సిపిఎం రాష్ట్ర 27వ మహాసభలు నగరంలో నిర్వహిస్తున్న సందర్భాన్ని పురస్కరించుకొని 'రాజ్యాంగ పరిరక్షణ' అన్న అంశంపై సదస్సు నిర్వహించారు. ఆదివారం జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన ఈ సదస్సుకు సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.మోహన్‌రావు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ప్రధాన వక్తగా ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్, ప్రముఖ న్యాయవాది సుంకర రాజేంద్రప్రసాద్ వ్యవహ రించారు. ఈ సందర్భంగా ఆయన మాటా ్లడుతూ కేంద్ర ప్రభుత్వం దేశ రాజ్యాంగానికి మూలస్తంభాలైన లౌకికవాదం, ప్రజాస్వామ్యం, సామాజిక న్యాయం, ఫెడరలిజం తదితర ప్రధానమైన అంశాలకు తిలోదకాలిస్తూ రాజ్యాంగ వ్యవస్థలను ధ్వంసం చేస్తుందన్నారు. రాజ్యాంగ నిర్మాత డాక్టరు బి.ఆర్ అంబేద్కర్ ఒక దశలో మాట్లాడుతూ తాను రచించిన రాజ్యాంగం మంచి వారి చేతుల్లో పడితే ప్రజలకు మంచి జరుగుతుంది, చెడ్డ వారి చేతుల్లో పడితే చెడ్డదైపోతుందని అన్నారని ఈ సందర్భంగా గర్తు చేశారు. అటువంటి రాజ్యాంగా నేడు ఎటువంటి వారి చేతుల్లో ఉందో ప్రజలు ఒక్కసారి ఆలోచన చేస్తూ అర్ధమౌతుం దన్నారు. దేశ స్వాతంత్రం కోసం జరిగిన పోరాటాలతో ఎటువంటి సంబంధం లేని, బ్రిటీషు వారి పరిపాలనకు రక్షణగా ఉంటామని ఉత్తరాలు రాసిన వారి వారసులు నేడు దేశాన్ని పాలిస్తున్నా రన్నారు. దేశానికి స్వాతంత్రం వచ్చిన తరువాత ఆర్‌ఎస్‌ఎస్‌కు చెందిన పాంచజన్యం అనే పత్రిక ఎడిటోరియల్ కాలం, కథనాలు ఒక్కసారి పరిశీలిస్తే అర్థమౌతుం దన్నారు. రాజ్యాంగ స్వరూపాన్ని మార్చివేసే ప్రయత్నం చేస్తుందని, అందులో భాగంగా మనువాద రాజ్యాంగం అమలు చేయడమే తమ అంతిమ లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. న్యాయస్థానాలు సైతం సర్దుబాటు ధోరణి అవలంభించే విధంగా కేంద్రం పాలన చేస్తుందన్నారు. రాజ్యాంగం విలువల గురించి కార్మికులు, కర్షకులు, మహిళలు, విద్యార్థులు తెలియజేసి రాజ్యాంగం ఇచ్చిన హక్కులను కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఆ విధంగా చేయకపోతే దేశానికి భవిష్యత్తు లేదని,లౌకిక రాజ్యాంగం మనలేదని, ప్రజల హక్కులు కాలరయబడతానికి తెలియజేసి ప్రజలను చైతన్య పరచాల్సిన అవశ్యకత ఎంతైనా ఉందన్నారు. అనంతరం మేలుకో ఆంధ్రప్రదేశ్ కో కన్వీనర్ డి.రమేష్ పట్నాయక్ మాట్లాడుతూ కార్మిక వర్గాన్ని రెండు బాగాలుగా విభజించి ఒక విభాగంపైకి మరోక విభాగాన్ని ఉసిగొల్పే విధానాలను కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తుందన్నారు. దీనిని ప్రజలు ప్రతి ఒక్కరు గుర్తించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. నియంతృత్వం, దేశంలోని ఫ్యాక్షనిస్టు పార్టీ చేస్తున్న దురాగతాలను అడ్డుకొనేందుకు ఏతరహా పోరాటాలు, ఉద్యమాలు చేయాలో వివరించారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు వి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాజ్యాంగాన్ని కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ▶ 2లో

పంటలకు మద్దతు ధర గ్యారెంటీ చట్టం తేవాలి

రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ర్యాలీ

మాట్లాడుతున్న నాయకులు

ప్రజాశక్తి-నెల్లూరు : రైతులు పండించే అన్నిరకాల పంటలకు కనీస మద్దతు ధరను గ్యారెంటీ చేస్తూ చట్టం చేయాలని సంయుక్త కిసాన్ మోర్చా ఇచ్చిన పిలుపుమేరకు ఆదివారం నగరంలో బోసు బొమ్మ నుంచి విఆర్‌సి సెంటర్ వరకు రైతుర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి తమ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా నాయకులు చిరసాని కోటిరెడ్డి, గంగపట్నం రమణయ్య, మూలె వెంగయ్య, జి.సునీత మాట్లాడారు. కనీస మద్దతు ధరకు చట్టం చేయాలన్న రైతు సంఘాల డిమాండ్‌కు 2021 డిసెంబర్ 9న కేంద్రం రాతపూర్వక హామీ ఇచ్చిందన్నారు. పార్లమెంట్లో చట్టం చేసేందుకు ఏ రోజూ ప్రయత్నించని కేంద్ర ప్రభుత్వం ఈ మూడేళ్లలో ఎన్నో రైతు వ్యతిరేక చట్టాలను తెచ్చిందన్నారు. వ్యవసాయ మార్కెట్లను నిర్వీర్యం చేసే నేషనల్ ఫ్రేమ్ వర్క్ పాలసీని, సహకార సంఘాలను ధ్వంసం చేసే కేంద్ర ప్రభుత్వ నేషనల్ కోపరేటివ్ పాలసీని వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ రంగంలో కార్పొరేట్ కంపెనీల చొరబాటుకు అవకాశం కల్పించడానికే డిజిటల్ అగ్రి మిషన్ విధానాన్ని కేంద్రం తెచ్చిందని విమర్శించారు. రైతు, కార్మిక, ప్రజావ్యతిరేక విధానాలను అమలు చేస్తున్న కేంద్ర పాలకులు ప్రజల దష్టిని మళ్లించడానికే మత విద్వేషాలను రెచ్చగొ డుతున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమానికి డిసిసి అధ్యక్షులు చేవూరు దేవకుమార్ రెడ్డి, ఏఐటియుసీ జిల్లా కార్యదర్శి శంకర్, ఏఐఎఫ్ టియు జిల్లా నాయకులు పి. యానాదయ్య, స్త్రీ విముక్తి సంఘటన జిల్లా కార్యదర్శి పి.కొండమ్మలు మద్దతు తెలిపారు. కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ జిల్లా నాయకులు ఏటూరు శ్రీనివాసులురెడ్డి, రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు వివి రమణయ్య, ఆర్ సుబ్బరాయుడు, జి.కష్ణారెడ్డి, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు షాన్ వాజ్, రైతు సంఘాల సమాఖ్య జిల్లా నాయకులు ఏవిఆర్ నాయుడు , సిహెచ్.రాజశేఖర్ రెడ్డి,కొండా శ్రీనివాసులురెడ్డి, వేటగిరి మల్లికార్జున్, సండే మార్కెట్ యూనియన్ నాయకులు శరవణన్, హేతువాద సంఘం నాయకులు రాచపాలెం రఘు తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగ వ్యవస్థలను ధ్వంసం చేస్తున్న బిజెపి

మొదటి పేజీ తరువాయి

ఏ విధంగా ధ్వంసం చేయాలని ఆలోచన చేస్తుందో వివరించారు. మాజీ ఎంఎల్‌సి విఠపు బాలసుబ్రహ్మణ్యం మాట్లాడుతూ రాజ్యాంగానికి వస్తున్న ప్రమాదం ఎవరినుంచి వస్తుందన్నారు. ఆ ప్రమాదం నుంచి రక్షించుకోవాలంటే ఎటువంటి ఉద్యమాలు, పోరాటాలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్, యునైటెడ్ ముస్లిం మైనార్టీస్ ఫెడరేషన్ ప్రెసిడెంట్ మహమ్మద్ రఫీ, జమయిత్ ఉలయా వైస్ ప్రెసిడెంట్ మౌలానా ఇలియాజ్, తదితరులు పాల్గొని ప్రసంగించారు.

గౌరవ వందనం స్వీకరిస్తున్న కలెక్టర్, ఎస్‌పి కృష్ణకాంత్

వికసిత భారత్ లక్ష్యంగా ముందుకు ..

మొదటి పేజీ తరువాయి

ఇంటర్మీడియట్ విద్యార్థులకు కూడా మధ్యాహ్న భోజనాన్ని ఈ నెల నాలుగో తేదీ నుండి అమలు చేశామన్నారు. భూముల రీ సర్వే సు తిరిగి ప్రారంభిస్తున్నామని పైలెట్ ప్రాజెక్టు కింద ప్రతి మండలంలో ఒక గ్రామాన్ని ఎంపిక చేసి మొత్తం 35 గ్రామాలలోని 85,479 ఎకరాల 9 సెంట్లు రీ సర్వే చేస్తున్నామన్నారు. కూటమి ప్రభుత్వం ఆదేశాల మేరకు మొదటి వంద రోజుల్లో5150 గృహాలు పూర్తి చేయడం జరిగిందన్నారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను నెలకు 4000 రూపాయల చొప్పున ప్రతినెల 3,09,273 మందికి 132.15 కోట్ల రూపాయలను అందిస్తున్నామన్నారు.

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి. మొదటిగా పాడుదమా స్వేచ్ఛా గీతం, ఎగరేయుదమా జాతీయ పతాకం అంటూ కోవూరు జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థినులు దేశభక్తిని పెంపొందించేలా, అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ చేసిన నృత్య రూపకం అందరినీ ఆకట్టుకుంది. జనగణమన జనయిత్రి మా భరతభూమి అంటూ జాతీయ నాయకుల వేషధారణలో శేషు ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ విద్యార్థులు చేసిన నృత్యం ఆహుతులకు ఉత్తేజం కలిగించింది. విద్యార్థులతో పాటు వారికి శిక్షణనిచ్చిన ఉపాధ్యాయిని కూడా వారితో కలిసి సమానంగా నృత్యం చేయడంతో అందరి ఆనందానికి కారణమైంది. వందేమాతరం గీతాలాపన తో నెమ్మదిగా ప్రారంభించిన ముత్తుకూరు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఏపీ ట్రైబల్ వెల్ఫేర్ స్కూల్ విద్యార్థులు చివరలో హం ఇండియా వాలే అంటూ హుషారెత్తించారు. శాంతినికేతన్ గీతం సబర్మతి సంకేతం అంటూ ఓవెల్ స్కూల్ విద్యార్థులు, త్రివర్ణ పతాక రంగులతో కావలి ఏపీ రెసిడెన్షియల్ ట్రైబల్ వెల్ఫేర్ స్కూల్ విద్యార్థినిలు జాతీయ పతాకాన్ని అద్భుతంగా ప్రదర్శించగా, గొలగమూడి బీసీ వెల్ఫేర్ విద్యార్థులు జయహో అంటూ వివిధ కళావృత్తుల ఆకారాలతో అలరించారు.కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కార్తిక్, ఎస్పి కృష్ణాకాంత్, జెడ్పి ఛైర్పర్సన్ ఆనం అరుణమ్మ, మున్సిపల్ కమిషనర్ కృష్ణతేజ, కందుకూరు సబ్‌కలెక్టర్ శ్రీపూజిత, తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికులకు సన్మానం

ప్రజాశక్తి - లింగసముద్రం :మండలంలోని పెద్దపవని పంచాయతీలో పారిశుద్ధ్య కార్మికులకు పెద్దపవని జనసేన అధ్యక్షులు మలిశెట్టి మదన్ మనోహర్ ఆధ్వర్యంలో సత్కరించారు. ఆదివారం గ్రామంలో జరిగిన కార్యక్రమంలో జనసేన సీనియర్ నాయకులు,పెద్దపవనిసాగునీటి సంఘం అధ్యక్షులు మల్లిశెట్టి నాగేశ్వరరావు పారిశుద్ధ్య కార్మికులను సన్మానించి వారికి చేతి జొబ్బులను అందజేశారు. నాగేశ్వరరావు మాట్లాడుతూ జనసేన అధ్యక్షులు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశయాలతో ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. జనసేన పార్టీ అభివృద్ధికి ఆశయాలకు కృషి చేస్తామన్నారు. గ్రామాన్ని పరిశు భ్రంగా ఉంచుతూ నిత్యం పనిచేస్తున్న వారి కృషి అభినందనీయమన్నారు. శ్రీను,కష్ణరాజు, డి.నరసింహారావు ఉన్నారు.

నెల్లూరులో మహత్తర భూపోరాటాలు..!

మొదటి పేజీ తరువాయి

రాజుల ఆధీనంలోని ఇనాం భూములకు వ్యతిరేకంగా 1937-38 కాలంలోనే ఆందోళనలు జరిగాయి. 1974 సమయంలో భూపోరాటాలు సాగాయి. 1977లో అప్పసముద్రం, కాసరపల్లి, నందవరం, మందాల, నాయుడిపల్లె, రెడ్ల దిన్నె, గ్రామాల్లోనూ ప్రజలు ఆందోళనకు దిగారు. ఉదయగిరి, ఆత్మకూరు, కోవూరు, నెల్లూరు,కావలి, గూడూరు తాలుకాల్లోనూ 1978లో బంజర భూముల కోసం ఆందోళనలు చేశారు. ఈ సమయంలో రాష్ట్ర నాయకత్వం 50 మంది కార్యకర్తలతో కలిసి జిల్లా నాయకత్వం జిల్లా వ్యాపితంగా భూస్వాముల చేతుల్లోని భూములు గుర్తించి వాటిపై ఆందోళనలు దిగారు. కలెక్టర్‌ను అప్పటి కలెక్టర్ అర్జునరావు సీలింగ్ భూములు, చెరువు లోతట్టు భూములు, అప్పిలేట్ ట్రిబ్యునల్ వివాదంలోని భూముల వివరాలు బయటకు తీశారు. ఆర్‌డిఒల ఆధ్వర్యంలో జాయింట్ పార్మింగ్ సొసైటీలు ఏర్పాటు చేశారు. కొన్నింటిని పేదలకు పంపిణీ చేశారు. 1978 జులై 15 నెల్లూరు సదస్సు నిర్వహించారు. పేదలకు భూ పంపిణీ చేయాలనే డిమాండ్ వచ్చింది. సిపిఎం, సిపిఐ, ఇతర సంఘాలు పోరాటం ఉధృతం చేశారు. 1979 ఫిబ్రవరి 25న నెల్లూరు నగరంలో 10 వేల మందితో భారీ ర్యాలీ నిర్వహించారు. నాయకులపై కేసులు పెట్టి, అరెస్ట్ చేశారు.

భూముల్లో ఎగిరిన ఎర్రజెండాలు...!

1979 ఫిబ్రవరి 27న పది ఎకరాలు పైబడిన మిగులు భూములు గుర్తించడం మొదలు పెట్టారు. పేదలు పెద్ద ఎత్తున ఎర్రజెండాలు పట్టి భూముల్లో దిగారు. ఒకే రోజు జిల్లాంతటా పేదలు ఎర్రదండులా కదిలారు. కోవూరు, నెల్లూరు తాలుకాల్లో పెద్ద సంఖ్యలో పేదలు కదంతొక్కారు. గూడూరు,కావలి, ఆత్మకూరు, ఉదయగిరి డివిజన్లో ఎంపిక చేసిన కేంద్రాల్లో దిగారు. 50 గ్రామాల్లో 10 వేల మంది ప్రజలు 5 వేల ఎకరాల్లో ఎర్రజెండాలు పాతారు. పత్రికలు, ప్రజలు, కథలు కథలుగా చెప్పుకున్నారు. 144 సెక్షన్ విధించారు., ప్రజలను భయభ్రాంతులు చేశారు. ఉద్యమ కేంద్రాల వద్ద పోలీసులు క్యాంపులు ఏర్పాటు చేశారు. క్యాంపుల్లో ప్రజలు పెద్ద సంఖ్యలో చేరడంతో పోలీసులు నామమాత్రంగానే ఉండిపోయారు.

భూస్వాములు, పోలీసుల దాష్టీకం....!

కమ్యూనిస్టుల భూపోరాటంపై భూస్వాములు, పోలీసులు దాడులకు , దౌర్జన్యాలకు దిగారు. అందులో యల్లాయపాళెం, సోమరాజుపల్లి, పెనుబల్లి గ్రామాల్లో జరిగిన దాడులు జరిగాయి. కొడవలూరు మండలం, యల్లాయపాళెంలో 1979 మార్చి 2న ఉదయం గ్రామంలో పోలీసులు దాడులకు దిగారు. 18 సంవత్సరాల యువకులు గాలంకి తిరుపాలు పోలీసుల కాల్పుల్లో మృతి చెందారు. వడ్లపూడి రమణమ్మ చేతికి బులెట్ గాయమైంది. రామచంద్రారెడ్డిఆసుపత్రికి తరలించి వైద్యం చేయించారు. అనేక మంది యువకులు గాయపడ్డారు. ఈ ఘర్షణలో భూస్వాములకు చెందిన వ్యక్తి మృతి చెందారు. 1979లో మార్చిలో భూపోరాటం సందర్భంగా సోమ రాజుపల్లిలో పోలీసులు కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో తోటపల్లి నర్సయ్యకు చేయి పోయింది.20 మంది గాయపడ్డారు. మామిడిపూడి, కొత్తపాళెం, మైపాడు, సోమరాజుపల్లి, పాపిరెడ్డిపాళెం, ప్రాంతాల్లో భూ ములు గుర్తించి , భూముల్లో దిగారు. కోవూరు తాలుకా పెనుబల్లి గ్రామంలోనూ భూ పోరాటం పెద్ద ఎత్తున జరిగింది. 1979 ఫిబ్రవరి 27 నుంచి మార్చి 7 వరకు భూపోరాటం సాగింది. 960 మందిపై కేసులు పెట్టారు. ఒకరు మృతి చెందారు. ఇద్దరికి చేతులు పోయాయి. వందలాది మంది గాయపడ్డారు. సుమారు 10 వేల ఎకరాలు చెరువు లోతట్టు భూములు, మరో 10 వేల ఎకరాలు బంజరు భూములు పేదలకు పంపిణీ చేశారు.

ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు నియోజకవర్గ టిడిపి కార్యాలయంలో 76 వ గణతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించారు ముఖ్య అతిథిగా ఎంఎల్‌ఎ ఇంటూరి నాగేశ్వరరావు హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. మహనీయుల సేవలను కొనియాడారు. పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, పార్టీ నాయకులు చిలకపాటి మధుబాబు చదలవాడ కొండయ్య, బెజవాడ ప్రసాద్ కూనం నరేంద్ర, రాయపాటి శ్రీనివాసరావు, మోదడుగు వెంకటేశ్వర్లు ఉన్నారు.

జెండా వందనం చేస్తున్న ఎంఎల్‌ఎ ఇంటూరి

టిఆర్ఆర్‌లో .. టిఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వేడుకలు జరిగాయి. కళాశాల ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ ఏడుకొండలు నరేంద్ర మాట్లాడారు. అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు. అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

డిఎస్‌పి కార్యాలయంలో.. కందుకూరు డిఎస్‌పి కార్యాలయంలో డిఎస్‌పి సిహెచ్. వి బాలసుబ్రమణ్యం గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. స్వాతంత్ర సమరయోధుల ఆకాంక్షలను భారత పౌరులుగా నెరవేర్చాల్సిన బాధ్యత ప్రజలందరిపై ఉందన్నారు. కందుకూరు టౌన్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ గారు వి. సాంబశివయ్య ఉన్నారు.

ప్రకాశం పంతులుకి నివాళి

76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు విగ్రహానికి ఆంధ్ర కేసరి సేవా సమితి బాధ్యులు నివాళి అర్పించారు. ఆంధ్ర కేసరి సేవాసమితి అధ్యక్షులు మంచిరాజు వెంకట మురళీమోహన్, ఆర్ బ్రహ్మానందం పాల్గొన్నారు.

గణతంత్ర వేడుకల్లో ఎంఎల్‌ఎ 'ఇంటూరి'

కందుకూరు పురపాలక సంఘం, జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో జరిగిన 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథిగా ఎంఎల్‌ఎ ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు.ముందుగా మహనీయుల చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళ లర్పించారు.. అనంతరం జరిగిన జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మార్గదర్శకం తో రూపొందిన భారత రాజ్యాంగం ప్రపంచంలో అత్యుత్తమ రాజ్యాంగాల్లో ఒకటిగా నిలిచిందని పేర్కొన్నారు.విద్యార్థులు దేశ భవిష్యత్తు కర్తలని పేర్కొంటూ ప్రతి ఒక్కరూ రాజ్యాంగం పట్ల గౌరవం కలిగి ఉండాలని సూచించారు జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో చదువుల్లో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన విద్యార్థులకు ఎంఎల్‌ఎ పారితోషకం అందజేశారు. జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో విద్యార్థుల మధ్యాహ్న భోజనం పథకానికి ఇంగాల మాల్యాద్రి విద్యార్థుల సౌకర్యార్థం 100 భోజన ప్లేట్లను ఎంఎల్‌ఎకు అందజేశారు. ఎమ్మెల్యే నాగేశ్వరరావు ఇంగాల మాల్యాద్రిని అభినందించారు ప్రిన్సిపాల్ హై స్కూల్ గ్రౌండ్ లో నిర్మిస్తున్న స్టేడియం నిర్మాణం పూర్తి చేసి మౌలిక వసతులను కల్పించాలని కోరారు. మున్సిపల్ కమిషనర్ కే అనూష, ప్రిన్సిపాల్ నరసింహమూర్తి, పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, స్కూల్ కమిటీ చైర్మన్ నాగలక్ష్మి ఉన్నారు.

గాంధీ విగ్రహం వద్ద రిపబ్లిక్ డే వేడుకలు

గణతంత్ర దినోత్సవం సందర్భంగా గాంధీ విగ్రహం తతీయ వార్షికోత్సవం సందర్భంగా పెద్ద బజారులో ఉన్న గాంధీ విగ్రహం వద్ద విగ్రహ కమిటీ సభ్యులు పబ్బిశెట్టి వరదరాజ, నల్లమల్లి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. సూర్య బార్ అండ్ రెస్టారెంట్ అధినేత,టిడిపి పట్టణ మాజీ అధ్యక్షులు పిడికిటి వెంకటేశ్వర్లు పాల్గొని జెండాను ఆవిష్కరించారు. వెంకట శివాజీ సూపర్ మార్ట్ యజమాని గుండవరపు నరసింహారావు, పట్టణ టిడిపి ప్రధాన కార్యదర్శి ముచ్చు శ్రీను,ఆర్యవైశ్య నాయకులు మొదడుగు వెంకటేశ్వర్లు, మురారి శెట్టి సుధీర్ కుమార్, చక్కా వెంకట కేశవరావు, కోట కిషోర్ బాబు, నవ్య ఫ్యాన్సీ శీను ,చీదెళ్ల శ్రీనివాసులు, చిన్ని శ్రీనివాసులు ,ఇస్కాల సురేంద్ర, నల్లమల్లి శ్రీనివాసులు, కంకణాల వెంకటేశ్వర్లు, మోదడుగుశ్రీను, మోదడుగు వెంకటేశ్వర్లు, చీతిరాల గోపాల్, గుర్రం వెంకటేశ్వర్లు ఉన్నారు.

జెండా ఎగరవేస్తున్న పిడికిటి వెంకటేశ్వర్లు

వైసిపి కార్యాలయంలో.. కందుకూరు నియోజకవర్గ వైసిపి కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించారు. జాతీయ జెండాను ఆవిష్కరించి గాంధీ, అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి ముప్పవరపు కిషోర్ అధ్యక్షతన కార్యక్రమ నిర్వహణ జరిగింది. జాతీయ పతాకాన్ని జిల్లా జనరల్ సెక్రెటరీ తోకల కొండయ్య, ఇంటెక్చువల్ జిల్లా అధ్యక్షులు రావులకొల్లు బ్రహ్మనందం, పట్టణ అధ్యక్షులు షేక్ రఫీ ఆవిష్కరించి జెండా వందనాన్ని స్వీకరించారు.జిల్లా ఉపాధ్యక్షులు బిల్లా రమణయ్య ఆర్గనైజింగ్ సెక్రెటరీ పాశం కొండయ్య, జిల్లా సాంస్కృతిక కంపరాజు. సాంబశివరావు వైఎస్ఆర్‌సిపి నాయకులు గణేశం గంగిరెడ్డి, ఎరమాల నాగభూషణం, సింగరాజు పవన్ కుమార్, షేక్ రహీం, తలపనేని గోపి, ఉచ్చులూరి రవీంద్ర ఉన్నారు.

లింగసముద్రంలో..

ప్రజాశక్తి - లింగసముద్రం : గణతంత్ర దినోత్సవ వేడుకలను మండలంలో ఘనంగా నిర్వహించారు. తహశీల్దార్ కార్యాలయంలో ఇన్‌ఛార్జి తహశీల్దార్ శ్రీ నివాసులు, ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిడిఒ కట్టా శ్రీనివాసులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ రమేష్ జెండాను ఎగరవేశారు.ప్రభుత్వప్రవేట్ పాఠశా ల్లోనూ వేడుకలు జరిగాయి.విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులను అందజేశారు.

గాంధీ విగ్రహానికి నివాళి :గణతంత్ర దినోత్సవ సందర్భంగా ఆదివారం మండల కేంద్రమైన లింగసముద్రంలోని తిరుమలశెట్టి కోటయ్య సమాధి సెంటర్లో ఉన్న జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహానికి టిడిపి నాయకులు గనకనపల్లి బాల నారాయణ పూలమాలవేసి నివాళి లర్పించారు. అనంతరం స్వీట్లు పంచారు.

లింగసముద్రంలో..

ప్రజాశక్తి -వలేటివారిపాలెం : మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో ఆదివారం గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ అబ్దుల్ అమిత్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఒ నరేంద్రదేవ్, పోలీస్‌స్టేషన్‌లో ఏఎస్ఐ బ్రహ్మయ్య, ఎంఇఒ కార్యాలయంలో ఎంఇఒ - 2 మల్లికార్జునరావు, పిహెచ్‌సిలో వైద్యాధికారి , స్థానిక హైస్కూల్లో హెచ్ఎం కమల్ కుమార్ కెజిబివిలో ప్రత్యేకాధికారిణి గోవర్ధిని, చుండి మోడల్ స్కూల్లో ప్రిన్సిపాల్ శ్రీవెంకటేశ్వర్, పశు వైద్యశాలలోఏడిఎ బ్రహ్మయ్య, బిసి హాస్టల్లో వార్డెన్ రమేష్, విద్యుత్ కార్యాలయంలో ఏఈ మధుబాబు, తదితరులు జెండాలను ఆవిష్కరించారు.

వలేటివారిపాలెంలో..

విద్యాదాత,మానవతావాది డి.ఆర్.

ప్రజాశక్తి-కావలి

డి.ఆర్. విశ్వోదయ సేవా సమితి ఆధ్వర్యంలో ఆదివారం కావలి వెంగళరావునగర్ లోని తమ కార్యాలయంలో డి.ఆర్.పేరుపై 60 మంది నిరుపేద వృద్ధులకు 60 వేలు విలువ చేసే 10కేజీలు బియ్యం, వంటింటి సరుకులు పంపిణీ చేశారు.ఈ నిత్యావసర సరుకులు పంపిణీ కార్యక్రమంలో సేవాసమితి డైరెక్టర్ కూనం తాతి రెడ్డి మాట్లాడుతూ బడుగుల ఆశా జ్యోతి,గొప్పమానవతావాది,విద్యా దాత డి.ఆర్ గారని, వారు సమాజానికి చేసిన సేవలు అమూల్యమని అన్నారు. డి.ఆర్ మార్గంలో నడుస్తూ కళాశాలలు, సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న వినయకుమర్ రెడ్డి, విద్యాధర కుమార్ రెడ్డిలకు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో విశ్వో దయ సేవాసమితి డైరెక్టర్ కూనం తాతిరెడ్డి, సేవాసమితి సభ్యులు నల్లూరు రామకృష్ణ ప్రసాద్, సతీష్ సింగ్ పాల్గొన్నారు.

మహారాజశ్రీ మూడవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో, ఒంగోలు

O.S.No. 805/24

పోలినేని వెంకటరమణమ్మ, వగైరా ...వాదులు

వర్సెస్

కొల్లూరి అంజమ్మ, వగైరా ... ప్రతివాదులు

To,

2 వ ప్రతివాది

కొడకండ్ల రాజగోపాలాచార్యులు,

S/O **శ్రీనివాసాచార్యులు,** LN పురం, మునుబ్రోలు, గూడూరు దగ్గర ,ఎస్ పి ఎస్ఆర్ నెల్లూరు జిల్లా.

వాది దావా పరిహారము రాబట్టుకొను నిమిత్తం పై నెంబర్ దావా మీపై దాఖలు చేయగా మీకు దావా సమన్లు నిమిత్తం **తేదీ 03.02.2025** న **ఉదయం 10.30 నిమిషాలకు** వాయిదా ఉన్నందున మీరు స్వయంగా గాని లేదా వకీలు ద్వారా గాని పై కోర్టు వారు ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలపగలరు లేనియెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించ బడునని తెలియజేయడమైనది.

శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

ఇట్లు

గుడ్లదొన చంద్రశేఖర్

వాదులతరపు న్యాయవాది

ఒంగోలు ప్రకాశం జిల్లా. సెల్: **996302334**

మహారాజశ్రీ మూడవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో, ఒంగోలు

I.A.No. 717/24 In O.S.No. 805/24

పోలినేని వెంకటరమణమ్మ, వగైరా

...పిటిషనర్లు/వాదులు

వర్సెస్

కొల్లూరి అంజమ్మ, వగైరా

...రెస్పాండెంట్స్/ ప్రతివాదులు

To,

2 వ రెస్పాండెంట్

కొడకండ్ల రాజగోపాలాచార్యులు,

S/O **శ్రీనివాసాచార్యులు,** LN పురం, మునుబ్రోలు, గూడూరు దగ్గర ,ఎస్ పి ఎస్ఆర్ నెల్లూరు జిల్లా.

పిటిషనరు దాఖలు చేసిన పై పిటిషన్‌లో పరిహారము రాబట్టుకొను నిమిత్తం పై నెంబరు పిటిషను మీపై దాఖలు చేయగా మీకు పిటిషన్ లో నోటీను నిమిత్తం నిమిత్తం **తేదీ 03.02.2025** న **ఉదయం 10.30 నిమిషాలకు** వాయిదా ఉన్నందున మీరు స్వయంగా గాని లేదా వకీలు ద్వారా గాని పై కోర్టు వారు ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలపగలరు లేనియెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడునని తెలియజేయడమైనది.

శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

ఇట్లు

గుడ్లదొన చంద్రశేఖర్

పిటిషనర్లతరపు న్యాయవాది

ఒంగోలు ప్రకాశం జిల్లా. సెల్: **996302334**

పలుచోట్ల గణతంత్ర దినోత్సవ వేడుకలు

కావలిలో

టిపి గూడూరులో

కోవూరులో

విడవలూరులో



బుచ్చిరెడ్డిపాలెంలో

కలిగిరిలో

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

మండలంలోని ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలలు, కార్యాలయాల్లో ఆదివారం గణతం త్ర వేడుకలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను కొనియా డారు. మండలంలోని సౌత్ ఆములూరు ప్రాథమికోన్న త పాఠశాలలో హెచ్ ఎం షేక్. అహ్మద్ బాషా ఆధ్వర్యం లో గణతంత్ర దినోత్సవ వేడుకలు వైభవంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మండల ఉపాధ్యక్షులు చెరుకూరు శ్రీనివాస నాయుడు మాట్లాడారు.కా ర్యక్రమంలో పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ ఆర్ సువార్త, ఉపాధ్యాయులు కె.వసంతలక్ష్మి, కె.హెప్సీ, విద్యుల్లత,బి. కృష్ణవేణి, కె.సునీజ (పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కావలి.

రహీం చారిటబుల్ ట్రస్టు ను స్థాపించి సంస్థ ఫౌండర్ గా, సి.ఏ.సి.ఎల్. నెల్లూరు జిల్లా కన్వీనర్ మెహమ్మద్ అబ్దుల్ అలీం చేస్తున్న సేవలకు గాను 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా కలెక్టర్ ఆనంద్ ఆధ్వర్యంలో ఉత్తమ ప్రశంసాపత్రం అందుకోవడం జరిగింది. బాల కార్మికులను గుర్తించడం వారిని పాఠశాలల్లో చేర్పించడం, బాల్య వివాహాల నివారణపై అవగాహన, తదితర అంశాలపై అవార్డు అందజేశారు.పొన్నగంటి మాధవికి సేవా పురస్కారం .గత ఎనిమిది సంవత్సరాలుగా సాయి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా పొన్నగంటి మాదవి చేస్తున్న కార్యక్రమాలకు, గణ తంత్రదినోత్సవం సందర్భంగా ఉత్తమసేవా అవార్డు లభించింది. కాంగ్రెస్ పార్టీ కావలి నియోజకవర్గ కార్యాలయంలో గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహిం చారు.కార్యక్రమనికి రాష్ట్ర నాయకులు ఎల్ సురేష్ బాబు, .నెల్లూరు జిల్లా బీసీ సెల్. అధ్యక్షులు. కమలపూరి పాల్గొన్నారు.

ప్రియదర్శని మహిళా మండలి ద్వారా చేసిన చేస్తున్న సేవా కార్యక్రమాలను గుర్తించి సంస్థ నిర్వాహకురాలు షేక్. ఖాదర్‌బీ కి నెల్లూరు లో ఉత్తమ సేవా పురస్కారం లభించింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు.

గణతంత్ర దినోత్సవం సందర్భంగా వివిధ రంగాలలో సేవలందించిన వారిలో కావలికి చెందిన మొగిలి శెట్టి జమున క్రీడా రంగంలో విశిష్ట పురస్కారం కలెక్టర్. ఒ .ఆనంద్ ,జేసీ కార్తీక్, ఎస్పి కృష్ణకాంత్‌ల చేతుల మీదుగా అందుకున్నారు.స్పెయిన్, ఫిన్లాండ్, స్వీడన్ వెళ్లి క్రీడలలో పతకాలు సాధించినందుకు వరుసగా 3 సంవత్సరాలుగా అందుకోవడం అభినందనీయం.

రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం కావలి వారి ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ పతాకాన్ని సంఘ అధ్యక్షుడు ఆకుల రమణయ్య ఆవిష్కరిం చారు.వారు మాట్లాడారు.

777 మంది రక్తదానం

ప్రజాశక్తి-కావలి.

రిపబ్లిక్‌డేని పురస్కరించుకొని పట్టణంలోని సేవియర్స్ వలంటరీ ఆర్గనైజేషన్, అభయం స్వచ్ఛంద సేవా సంస్థ కలిసి నిర్వహించిన రక్తదాన శిబిరంలో 777 మంది రక్తదానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కావలి శాసనసభ్యులు శ్రీ దగ్గుమాటి వెంకటకృష్ణారెడ్డి రక్తదాతలని అభినం దించారు. కార్యక్రమానికి సహకరించిన రెడ్ క్రాస్ బాధ్యులకు, విశ్వదయ ఇంజినీరింగ్ కాలేజ్, శ్రీ చైతన్య డిగ్రీ కాలేజ్ ఎం.ఎస్.ఆర్ డిగ్రీ కాలేజీ, శ్రీ సాయి డిగ్రీ కాలేజ్ యాజమాన్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

ప్రజాశక్తి కోవూరు

మండలం లో ని పడుగుపాడు పంచాయతీ కార్యదర్శి గా పని చేస్తున్న హజరత్ బాబు గణ తంత్ర దినోత్సవాన్ని పునస్కరించుకొని ఆయన ఉత్తమ సేవలను గుర్తించి కలెక్టర్ ఓ ఆనంద్ చేతులు మీదుగా ఉత్తమ ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు ఈ సందర్భంగా సాటి సిబ్బంది ప్రజా ప్రతినిధులు ఆయనకు అభినందలు తెలిపారు.

కోర్టులో:కోవూరులోని సెషన్స్ కోర్టులో ఆదివారం రిపబ్లిక్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ సెషన్స్ జడ్జి పి. చైతన్య త్రివర్ణ పతాకాన్ని ఆవిష కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారతదేశంలోని రాజ్యాంగం ప్రపంచంలోని అన్ని రాజ్యాంగాల్లో కెల్లా ఎంతో గొప్పదని కొనియాడారు. ఈ సందర్భంగా వందేమాతరం గీతం ఆలపించారు. కార్యక్రమంలో స్పెషల్ మేజిస్ట్రేట్ కృష్ణయ్య, న్యాయవాదులు వంశీధర్‌రెడ్డి, స్టాలిన్‌బాబు, గాదిరాజు భాస్కర్‌రావు, మధుసూదన్‌రావు, కె.వెంకురెడ్డి, జె.శేషమ్మ, సిహెచ్ శ్రీనివాసులురెడ్డి, శ్యామాచార్యులు పాల్గొన్నారు.

జెడ్‌పి ఉన్నత పాఠశాలలో:కోవూరులోని పచ్చిపాల రామనాథమ్మ బాలికోన్నత పాఠశాల పాఠశాల విద్యార్థులు ఆదివారం 76వ గణతంత్ర వేడుకల సందర్భంగా నెల్లూరు పోలీస్ పరేడ్ గ్రౌండ్లో నత్య ప్రదర్శన అందించారు. విద్యార్థులు ఆలపించిన ఈ దేశభక్తి గేయం ఉన్నతాధికారులను ప్రత్యేకంగా అలరింపజ సింది. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ ఈ పాఠశాలకు ప్రత్యేక అవార్డును పాఠశాల ప్రధానో పాధ్యాయిని ఝాన్సీ రాణికి అందజేశారు. కార్యక్రమంలో సంగీతం టీచర్ అనూరాధ, ఫిజికల్ డైరెక్టర్ దేవిక, ఉపాధ్యాయలు కరిమూన్నిసా, పర్వీన్, తదితరులు ఉన్నారు.

ఎంపీడీఓ కార్యాలయంలో :కోవూరులోని ఎంపీడీఓ కార్యాలయంలో ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా త్రివర్ణ పతాకాన్ని ఎంపీడీఓ శ్రీహరిరెడ్డి ఎగురవేసి గౌరవ వందనాన్ని స్వీకరించారు. కార్యక్రమంలో మండల పరిషత్ ఉపాధ్యక్షులు నరసింహులురెడ్డి, కో ఆప్షన్ సభ్యులు జుబేర్, ఎంపిటీసీ సభ్యులు వేణుగో పాల్, కార్యాలయ పర్యవేక్షకులు ఉషారాణి, పంచాయతీ రాజ్ ఏఈ పరమేశ్వరలింగం, మండల విద్యాశాఖ అధికారి రహీమ్, సీనియర్ అసిస్టెంట్ సురేష్, టైఫిస్ట్ సురేష్, కార్యాలయ ఉద్యోగులు, సిబ్బంది ఉన్నారు.

ప్రజాశక్తి-విడవలూరు

మండల డెవలప్మెంట్ అధికారి నగేష్ కుమారి విధి నిర్వహణలో విశిష్ట సేవలు అందించినందుకు గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు మండల ంలోని అధికారులు నాయకులు ప్రజలు ఆమెకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం

మండలంలో ఆదివారం గణతంత్ర వేడుకులు ఘనంగా నిర్వహించారు. నగర పంచాయతీలో కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి, చైర్ పర్సన్ మోర్ల సుప్రజా ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలు నిర్వహించారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో శ్రీహరి ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలు నిర్వహిం చారు. పెనుబల్లి మినగల్లు బుచ్చిరెడ్డిపాలెం జడ్పీ హైస్కూల్లో గణతంత్ర వేడుకలు ప్రధాన ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో నిర్వహించారు. తహశీల్దార్ కార్యాలయం పోలీస్ స్టేషన్లో గణతంత్ర వేడుకలు నిర్వహించారు.

నెల్లూరు జిల్లాలోని ప్రముఖ గీతాంజలి ఇంజినీరింగ్ కళాశాలలో గణతంత్ర దినోత్స వాన్ని అట్టహాసంగా నిర్వహించారు.ఈ సం దర్భంగా కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాం డెంట్ ఎన్. సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి వ్యక్తిగత క్రమశిక్షణ, శ్రమించే తత్వం అంకితభావంతో పనిచేసినప్పుడే రాజ్యాంగ నిర్మాతల బంగారు స్వప్నాలు సహకారం అవుతాయని తెలిపారు. టి. ఎల్.వి.ఎల్.ఎన్ కుమార్ మాట్లా డారు.కార్యక్రమంలో కళాశాల ఫిజికల్ డైరెక్టర్ పి అశోక్ కుమార్, ఎన్ఎస్-ఎస్ ప్రోగ్రాం అధికారి వై మురళీకృష్ణ, వివిధ విభాగాధి పతులు, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

సమరయోధుల త్యాగాలను మరువద్దు

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

స్వాతంత్ర్య సమరయోధులు త్యాగాలను ఎప్పటికీ మరువకూడదని అదాని కృష్ణపట్నం పోర్టు సిఇఒ జగదీష్ పటేల్ వెల్లడించారు. ఆదివారం పోర్ట్‌లో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు జగదీశ్ పటేల్ ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఎగుర వేసి వందనం చేశారు.ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిన వార్షికోత్సవాన్ని జరుపుకోవడానికి మన స్వేచ్ఛ కోసం పోరాడిన వారి త్యాగాలను గౌర వించడమే గణతంత్ర వేడుకల ముఖ్యోద్దేశమన్నారు. గత కొంత కాలం నుంచి అదాని కృష్ణపట్నం పోర్టు అనేక విజయాలను సొంతం చేసుకొందని తెలిపారు. ముఖ్యంగా

ఎగుమతులు, దిగుమతులలో పోర్టు రికార్డులు సృష్టించ్చిందని పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణకు కృషిలో భాగంగా అనేక చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. పోర్టు కోసం ప్రత్యక్షంగా, పరోక్షంగా పనిచే స్తున్న వారందరితో పాటు వారి కుటుంబాలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. పోర్టు లో ప్రతిభ చూపిన ఉద్యోగు లకు ఈ సందర్భంగా బహుమతులు ప్రదానం చేయడం జరిగింది. అదాని వరల్డ్ స్కూలు పోర్టు పరిపాలన భవనంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సిఓఓ రాజన్ బాబు, వెంకటేష్ భాస్కర్, జి. వేణుగోపాల్, గణేష్ శర్మ, మృత్యుంజయ రామ్, వివిధ విభాగాలు హెచ్ఒడిలు, ఉద్యోగులు పాల్గొన్నారు.

ఎన్‌జిఒ వాగాల శ్రీహరికి అవార్డు

ప్రజాశక్తి ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు పట్టణానికి చెందిన వాగాల శ్రీహరి గ్రెడ్ స్వచ్ఛంద సంస్థ ఏర్పాటు చేసి 2024-25వ సంవత్సరంలో సేవారంగంలో బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించినందుకు గానూ వారి విశిష్ట సేవలను గుర్తించి ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆనంద్ ఆయన్ను ప్రశంసా పత్రంతో సత్కరించారు. పలువురు రాజకీయ నాయకులు అధికారులు, స్నేహితులు ఆయనకు అభినందనలు తెలిపారు.

సింహాద్రిరావుకు అవార్డు

ప్రజాశక్తి-బిట్రగుంట

నెల్లూరు పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో జరిగిన 76వ గణతంత్ర వేడుకల్లో భాగంగా బోగోలు మండలం భవాని ఎడ్యుకేషనల్ సొసైటీ స్వచ్ఛంద సేవాసంస్థ డైరెక్టర్ డాక్టర్ కట్టిపల్లి సింహాద్రి రావు, భవానీలకు బెస్ట్ సోషల్‌వర్కర్‌ను అవార్డ్ జిల్లా కలెక్టర్ ఆనంద్ అందజేశారు. ఈ సందర్భంగా సింహాద్రిరావు మాట్లాడుతూ మానవసేవే మాధవసేవ అనే ఆలోచనతో 3 దశాబ్దాలుగా అనాథలకు సేవలు అందించినందుకు గానూ ప్రభుత్వం తమ సేవలను గుర్తించి అవార్డు అందజేసినందుకు ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. అవార్డులు మరింత బాధ్యతను పెంచుతాయన్నారు.

ఉత్తమ అంగన్‌వాడీ వర్కర్‌గా విజయలక్ష్మికి అవార్డు

ప్రజాశక్తి-వింజమూరు

మండలంలోని ఊటుకూరు గ్రామానికి చెందిన మినీ అంగన్‌వాడీ కార్యకర్త విజయలక్ష్మి ఉద్యోగ బాధ్యత సక్రమంగా నిర్వర్తించిన సందర్భంగా కావలి ఆర్‌డిఒ వంశీకృష్ణ చేతులు మీదగా ఉత్తమ అంగన్‌వాడీ వర్కర్‌గా అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా చాకలికొండ సెక్టార్ సిడిపిఒ పద్మజ కుమారి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం కూడా ప్రభుత్వం తరుపున ఉత్తమ ప్రతిభ కనబరిచే ఉద్యోగులకు ఇలాంటి అవార్డులను ప్రకటించడం సంతోషంగా ఉంటుందన్నారు. ముఖ్యంగా అంగన్‌వాడీ కార్యకర్తలను గుర్తించి తగిన ప్రోత్సహం ఇవ్వడం తోటి ఉద్యోగులకు కూడా సంతోషకరమన్నారు. అలాగే చాకలికొండ సెక్టార్ కింద పని చేసే ఉత్తమ ఎం.శ్రీదేవి, వింజమూరు సెక్టార్ ఎల్.శ్రీదేవి కూడా అవార్డులు అందకున్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్ సుజాత, షకీలా పాల్గొన్నారు.

దోమల నివారణకు పటిష్టమైన చర్యలు

- కమిషనర్ సూర్యతేజ

ప్రజాశక్తి-నెల్లూరు

నగరంలో దోమలు స్వైర విహారం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో నగరంలో జ్వరాలతో బాధపడుతూ వైద్యచికిత్సల కోసం ప్రజలు ఆసుపత్రులకు క్యూ కడుతున్నారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణలో భాగంగా రూరల్ ఎంఎల్‌ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ఇటీవల కార్పొరేషన్ అధికారులతో అత్యవసర సమావేశం నిర్వహించి దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని కోరారు. దోమల నివారణకు ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారో కమిషనర్ సూర్యతేజ మాటల్లో..



ఇంటర్వ్యూ

ప్రశ్న. దోమల నివారణకు ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారు..? డివిజన్‌లల్లో కార్పొరేషన్ సిబ్బంది గతంలో వలే ఫాంగింగ్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారా..?

జవాబు. దోమల నివారణ చర్యల్లో భాగంగా ప్రతిరోజు జరిపే ఫాగింగ్ సాయంత్రం లోపు ముగిసేలా సిబ్బంది జాగ్రత్తలు తీసుకున్నారు. అవసరమైన అన్ని ప్రాంతాల్లో స్ప్రేయర్ల ద్వారా పిచికారి చేయడం, డ్రెయిను కాలువలలో ఆయిల్ బాల్స్ వేయడం, కాలువల్లో గంబూజియా చేప పిల్లలను వదలడం వంటి చర్యలను తీసుకున్నాం. దోమల నివారణ కార్యాక్రమాల్లో భాగంగా నగరపాలక సంస్థ పరిధిలో ఉన్న అన్ని ఖాళీ స్థలాలను గుర్తించి వాటి యజమానులకు నోటీసులు జారీ చేస్తున్నాం. ముఖ్యంగా ఖాళీ స్థలాలలో వ్యర్థాలు వేస్తున్న వారిని గుర్తించి జరిమానాలు విధించాలని, హెచ్చరిక బోర్డులను ఆయా ప్రాంతాల్లో ఏర్పాటు చేయాలని సిబ్బందికి సూచించాం. బహిరంగ ప్రదేశాల్లో వ్యర్థాలు వేస్తూ వీధులను గార్బేజ్ పాయింట్లుగా మారుస్తున్న స్థానికులను గుర్తించి వారికి జరిమానాలు విధించేందుకు రంగం సిద్ధం చేస్తున్నాం. నగరపాలక సంస్థకు చెందిన ఖాళీ స్థలాలను జంగల్ క్లియరెన్స్ చేయించి హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలని సూచించారు.డివిజన్ పరిధిలోని చెత్తకుండీలు పాతవాటి స్థానంలో కొత్త వాటిని ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అదేవిధంగా డివిజన్ వ్యాప్తంగా డ్రెయిను కాలువల పూడికతీత, సిల్ట్ ఎత్తివేత కార్యక్రమాలను నిరంతరం పర్యవేక్షిస్తున్నాం.

ప్రశ్న. నగరంలో ట్రాఫిక్‌కు ఇబ్బంది కలిగించే విధంగా వ్యాపార సంస్థలకు చెందిన వారు అడ్వర్‌టైజ్‌మెంట్ బోర్డులు, సూచికలు, సైన్ బోర్డులు ఏర్పాటు చేసి ఉన్నారు. వాటిని తొలగించేందుకు చర్యలు తీసుకున్నారా..?

జవాబు. రోడ్లను ఆక్రమిస్తూ నిర్మించిన అడ్వర్‌టైజ్‌మెంట్ బోర్డులు, సూచికలు, ఇతర సైన్‌బోర్డులను వెంటనే తొలగించాలని సంబంధిత విభాగం అధికారులకు, సిబ్బందికి సూచనలు చేశాం. రోడ్డు పక్కన వదిలేసిన విద్యుత్ స్తంభాలను ఆ శాఖ అధికారులతో సంప్రదించి వెంటనే తొలగించేందుకు చర్యలు తీసుకున్నాం. ప్రధాన మార్గాల్లో వాహనాల పార్కింగ్‌ను నియంత్రించి, కూరగాయల మార్కెట్ బయట రోడ్డుపై విక్రయిస్తున్న వీధి వ్యాపారులను నిరంతరం పర్యవేక్షిస్తూ ట్రాఫిక్ క్రమబద్ధీకరణను చేపట్టాలని ట్రాఫిక్ విభాగం పోలీసులను, నగరపాలక సంస్థ అధికారులను కోరాం. స్థానిక ఆచారివీధి, మురళీకృష్ణ హొటల్, డిఆర్ ఉత్తమ హోటల్ వీధి, ఎసి సుబ్బారెడ్డి కూరగాయల మార్కెట్ తదితర ప్రాంతాలలో వాహనాల పార్కింగ్ వల్ల కూడలి మొత్తం ట్రాఫిక్ జామ్ అవతుండటాన్ని గమనించిన కమిషనర్ ట్రాఫిక్ విభాగం పోలీసులను తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. కూరగాయల మార్కెట్ ప్రాంగణం బయట రోడ్డుపై వ్యాపారాలు చేసుకుంటున్న వారికి ప్రత్యేక స్థలం కేటాయించి అక్కడే వ్యాపారాలు చేసుకునేలా ప్రతిరోజు పర్యవేక్షిస్తున్నాం.

ప్రశ్న. కార్పొరేషన్ పరిధిలో పన్నుల బకాయిల వసూళ్లు చేసేందుకు ఎటువంటి చర్యలు తీసుకున్నారు. పన్నుల బకాయిలు చెల్లించాలని నోటీసులు జారీ చేశారా..?

జవాబు. నగర పాలక సంస్థ పరిధిలోని ఆస్థి పన్ను, కమర్షియల్ భవనాల పన్నులు, తాగునీటి కొళాయి పన్నులు, డ్రెయినేజీ పన్నుల వసూళ్లకై నిర్ధేశించిన లక్ష్యాలను వేగవంతంగా పూర్తి చేసి, 100 శాతం లక్ష్యంగా నిర్ణయం తీసుకున్నాం. పన్ను బకాయిలు వసూలు చేసేందుకు నగరపాలక సంస్థ రెవెన్యూ, ఇంజనీరింగ్ శాఖ అధికారులు, సచివాలయ అడ్మిన్, అమెనిటీ కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించాం. పన్నుల వసూళ్లకు ప్రతిరోజు ఉదయం నుంచి క్షేత్రస్థాయిలో పర్యటించాలని, రూ.25వేలకు మించి బకాయిలు ఉన్న వారిని గుర్తించి వారికి సంబంధించిన ఆస్తి సీజ్ చేయాలని సిబ్బందికి సూచనలు చేశాం. పన్ను బకాయిలు ఉన్న ప్రతిఒక్క ఆస్తి యజమానికి నోటీసులు జారీ చేసి నిర్ధేశించిన సమయంలోపు చెల్లించని పక్షంలో సీజ్ చేస్తామని హెచ్చరికలు చేస్తున్నాం. అందుబాటులో లేని భవన యజమానులను ఫోన్ ద్వారా సంప్రదించి ఆన్‌లైన్ పేమెంట్ చేయించేలా తగిన చర్యలు తీసుకున్నాం. ఈ ఆర్థిక సంవత్సరం మార్చి 31వ తేదీ నాటికి నిర్ధేశించిన లక్ష్యాలను అందుకోని కార్యదర్శులపై శాఖ పరమైన చర్యలు తీసుకుంటాం. పరిపాలన, అమెనిటీస్ కార్యదర్శులు మంచినీటి పన్నులను వసూళ్ల లక్ష్యాలను అందుకోవాలని, అపార్టుమెంట్లు, సినిమా హాళ్లు తదితర వాణిజ్య భవనాలకు సంబంధించిన పన్నుల వసూళ్ళ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకున్నాం. మొండి బకాయిదారులను గుర్తించి మున్సిపల్ చట్ట ప్రకారం చర్యలు తీసుకొనేందుకు రంగం సిద్ధం చేశాం. పన్ను వసూళ్ల కోసం త్వరలో నగరంలోని వివిధ ప్రాంతాల్లో వసూళ్ల కేంద్రాలను ఏర్పాటు చేశాం. నగరవ్యాప్తంగా ప్రతీ భవనాన్ని పన్ను పరిధిలోకి తీసుకొచ్చి, డిమాండ్ నోటీసులు జారీ చేయాలని సిబ్బందికి ఆదేశాలు జారీ చేశాం. పన్ను వసూళ్లలో సచివాలయ అడ్మిన్ కార్యదర్శులకు వారాంతపు లక్ష్యాలను నిర్ధేశించి కార్పొరేషన్ ఆదాయం పెంచేందుకు అధికారులంతా కృషి విజ్ఞప్తి చేశాం.

పురస్కారం అందుకుంటున్న ఎస్ఐ జిలాని

ఎస్ఐకు పురస్కారం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు పట్టణంలోని పోలీస్ స్టేషన్‌లో సబ్ ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న జిలాని విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనపరిచినందుకు 76వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా ఆదివారం నెల్లూరు పోలీస్ పరేడ్ గ్రౌండ్లో జరిగే కార్యక్రమంలో నెల్లూరు జిల్లా కలెక్టర్ ఒ.ఆనంద్, జిల్లా ఎస్‌పి కృష్ణకాంత్ చేతుల మీదుగా ఎస్ఐ జిలాని అవార్డు అందుకున్నారు. ఈ విషయం తెలుసుకున్న పలువురు అభినందనలు తెలియజేశారు.

యథేచ్ఛగా చికెన్ వ్యర్థాల సరఫరా

ప్రజాశక్తి-ఎఎస్‌పేట

మండలంలోని పలు చికెన్ దుకాణాల నుండి నిరంతరం చికెన్ వ్యర్థాలు, పలు వాహనాల ద్వారా యథేచ్ఛగా సరఫరా జరుగుతూ ఉంటుందని, పలువురు గ్రామస్తులు ఆవేదన చెందుతున్నారు. వ్యర్థ పదార్థాలను ఎక్కడికి తరలిస్తున్నారని ఆవేదన చెందుతున్నారు. ఇకనైనా అధికారులు ఈ విషయాన్ని గుర్తించి చికెన్ వ్యర్థాల వాహనాల రాకపోకలను ఆపాలని కోరుతున్నారు.

మహాసభల విజయవంతానికి పిలుపు

సిపిఎం జెండా ఆవిష్కరిస్తున్న నాయకులు

ప్రజాశక్తి-కావలి

సిపిఎం రాష్ట్ర 27వ మహాసభల సందర్భంగా ఆదివారం పట్టణంలో శాంతినగర్లో సీనియర్ నాయకులు పసుపులేటి తిరుపాలు సిపిఎం జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సిపిఎం 27వ రాష్ట్ర మహాసభలు నెల్లూరు నగరంలో ఫిబ్రవరి 1, 2, 3వ తేదీలలో జరగబోతున్నాయని, ఈ సభలను జయప్రదం చేసేందుకు కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ మహాసభలు రాబోవు రోజుల్లో ప్రజా పోరాటాలకు తోడ్పడతాయన్నారు. పరిపాలించే పాలకులు అధికారం కోసం ప్రజలకు ఎన్నో వాగ్దానాలు చేస్తారని అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజాసమస్యలు వారికి పట్టవన్నారు. ప్రజా కార్మికులు సమస్యలపై సిపిఎం పార్టీ నిరంతరం పోరాటాలు సాగిస్తుందని ప్రజల తరఫున నిలబడి పోరాడే పార్టీ సిపిఎం అన్నారు. సిపిఎంకు ప్రజల మద్దతును ఇచ్చి, నెల్లూరులో మూడో తేదీ జరిగే బహిరంగసభకు ప్రజలు తరలివచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి పెంచలయ్య, నాయకులు కృష్ణమోహన్, బి.కృష్ణయ్య, పి.సత్యం, వి.బాబురావు, ఎస్ఎఫ్ఐ అధ్యక్షులు మవీన్, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉదయగిరిలో పోస్టర్ అంటిస్తున్న నాయకుడు

ప్రజాశక్తి-ఉదయగిరి : నెల్లూరులో రెండోసారి జరుగుతున్న సిపిఎం 27వ మహాసభలను జయప్రదం చేయాలని నాయకులు నాయబ్ వాల్‌పోస్టర్లను అంటిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆదివారం మండల పరిధిలోని చెర్లోపల్లి కృష్ణారెడ్డిపల్లి వరకు ప్రతివీధిలో కూడలి సెంటర్లో ఫిబ్రవరి 1, 2, 3వ తేదీలలో జరిగే సిపిఎం మహాసభల పోస్టర్లను అంటించారు. జిల్లాలో 47 సంవత్సరాలు తర్వాత రెండోసారి జరుగుతున్న ఈ మహాసభలను రాజకీయాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలు పాల్గొనాలని కరపత్రాలను పంపిణీ చేశారు. రాజకీయాలకు ఆతిథ్యంగా ప్రజాసంఘాల నాయకులు, కార్మికులు, రైతులు పాల్గొని సభలను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో బాలకృష్ణ, రజాక్, స్థానికులు పాల్గొన్నారు.

మహాసభల పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

ప్రజాశక్తి-సంగం : సిపిఎం 27వ రాష్ట్ర మహాసభల సందర్భంగా ఫిబ్రవరి మూడో తేదీ నెల్లూరు నగరంలో జరిగే భారీ ప్రజాప్రదర్శన బహిరంగ సభను విజయవంతం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆదివారం మహాసభలకు సంబంధించిన గోడపత్రికలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జొన్నలగడ్డ వెంకమరాజు, ప్రాంతీయ కమిటీ కార్యదర్శి గండవరపు శ్రీనివాసులు, మండల కమిటీ సభ్యులు అన్నెం సురేష్, మోచర్ల వెంకట రమణయ్య, పార్టీ సభ్యులు రామకృష్ణ, యామాల చిన్నయ్య, గంగవరపు సుజాత, తోడేటి వెంకయ్య, తదితరులు పాల్గొన్నారు.

నెల్లూరు ప్రగతిలో సిపిఎం కీలకపాత్ర

నెల్లూరు జిల్లా, నగర అభివృద్ధిలో సిపిఎం గణనీయమైన పాత్ర పోషించింది. పోరాటాల ఫలితంగా ప్రజలు అనేక విషయాలు సాధించారు. నెల్లూరు పడమర, తూర్పు ప్రాంతాలను కలుపూ విజయమహల్ వద్ద ఏర్పాటు చేసిన బాక్స్‌టైప్ బ్రిడ్జి సిపిఎం పోరాట ఫలితంగానే వచ్చింది. కృష్ణపట్నం పోర్టు ఈ రోజు అభివృద్ధి చెందినా దానిని ఏర్పాటు చేయాలని సిపిఎం ఎన్నో పోరాటాలు నిర్వహించింది. నెల్లూరు నగరంలోని శివారు ప్రాంత అభివృద్ధి, మౌలిక సదుపాయాలు కల్పన కోసం దశలవారీగా ఆ పార్టీ పోరాటాలు నిర్వహించింది. నెల్లూరు నగరంలో దోమల నివారణ, తూర్పు ప్రాంతానికి తాగునీటి వసతి, డాక్టర్ రామచంద్రారెడ్డి ప్రజా వైద్యశాల నిర్మాణం, డాక్టర్ జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రం ఏర్పాటు, ప్రజలకు వైద్యం, విజ్ఞానం, వికాసం కలిగిస్తున్నాయి.

- విజయమహల్ బాక్స్‌టైప్ బ్రిడ్జి నిర్మాణం
- కృష్ణపట్నం పోర్టు ఏర్పాటు
- శివారు ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు
- తూర్పు ప్రాంతానికి తాగునీరు

ఏపి జెన్‌కో థర్మల్ ప్రాజెక్టు

కృష్ణాపట్నం పోర్టు

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

నెల్లూరు ప్రగతిలో సిపిఎం'ది కీలకపాత్ర. ఇది ప్రజలతోపాటు, అందరూ ఒప్పుకోవాలి. ఎన్నో పోరాటాల ఫలితంగా సాధించుకున్నారు. నిరంతరం ప్రజల సమస్యలపై ఆందోళనలు చేయడంతోపాటు, వారి భాగస్వామ్యంతో ఎన్నో ప్రజా ప్రయోజనమైన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇప్పుడు నెల్లూరు తూర్పు, పడమర ప్రాంతాన్ని కలుపుతూ విజయమహల్ గేటు వద్ద నిర్మించిన బాక్స్‌టైప్ బ్రిడ్జి సిపిఎం ఉద్యమ ఫలితమే. నిత్యం ట్రాఫిక్ ఇబ్బందులతో అల్లాడిపోయిన ప్రజల కష్టాలు చూసి, అప్పట్లో సిపిఎం నాయకులు పెద్దఉద్యమం నిర్వహించారు. సిపిఎంతో పాటు ప్రతిపక్షాలు కలుపుకొని ఆందోళనలు నిర్వహించారు. ఇది రైల్వేకు సంబంధించిన విషయం కుదరదని చెప్పినా పట్టువీడక చేసిన పోరాటం ఫలితంగా ఇప్పుడు విజయమహల్ గేటు వద్ద బ్రిడ్జి నిర్మాణం, అప్పటి సిపిఎం కౌన్సిలర్ ఉన్నం బసవయ్య ఈ పోరాటానికి నేతృత్వం వహించారు. ఇప్పుడు ఆసియాలోనే అతిపెద్ద పోర్టుగా పిలుస్తోన్న కృష్ణపట్నం పోర్టు ఆషామాషీగా రాలేదు. బ్రిటిష్‌కాలంలోనే కృష్ణపట్నం పోర్టు ఉండేది. ఇక్కడ నుంచి రవాణా సాగేది. ఇక్కడ పోర్టు ఏర్పాటుచేస్తే నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు, ఉపాధి కలుగుతుందని, జిల్లా అభివృద్ధి చెందుతుందని పదేపదే ప్రభుత్వాలకు సిపిఎం విజ్ఞప్తి చేసింది. ఇదే సమయంలో దశలవారీగా ఆందోళనలు నిర్వహించింది. కృష్ణపట్నం పోర్టు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ వెంకటేశ్వరపుం నుంచి అయ్యప్పగుడి వరకు

జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రం

డాక్టర్ రామచంద్రారెడ్డి ఆసుపత్రి

భారీ మానవహారం నిర్వహించారు. అప్పట్లో జిల్లాంతటా పెద్దప్రచారం సాగింది. 1996లో అప్పటి ముఖ్యమంత్రి దానికి శంకుస్థాపన చేశారు. 2004 అధికారంలో వచ్చిన వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పోర్టు నిర్మాణాన్ని వేగవంతం చేశారు. పరిశ్రమలు రావడం, వేలాది మందికి ఉద్యోగం ఉపాది కలగడం సిపిఎం కృషిలో ఒక బాగమే. ఇటీవలం కంటైనర్ టెర్మినల్ తొలగించి ఉద్యోగులను తొలగించిన సమయం లోనూ సిపిఎం ఆందోళన చేపట్టింది. ఇప్పటికీ నిర్వహిస్తుంది. ముత్తుకూరు ప్రాంతంలో 33వేల మెగావాల్ట్ థర్మల్ విద్యుత్ ప్లాంట్స్ ఏర్పాటు ప్రమాదకరమని ఆందోళన చేశారు. అటు తరువాత పరిశ్రమలోచ్చాయి. ఎపి జెన్‌కో ఇక్కడ విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు చేసింది. దానిని అదానీకి కట్టబెట్టడానికి పూనుకున్నప్పుడు దానిని కాపాడుకోడానికి సిపిఎం నిర్వహించిన పాత్ర గొప్పది. సుమారు ఏడాదిపాటు అక్కడ ఆందోళన నిర్వహించారు. ప్రభుత్వం ఎట్టకేలకు ఆ నిర్ణయాన్ని వెనక్కి తీసుకుంది. ఇప్పుడు ఎపి జెన్‌కో అక్కడ ఉందంటే సిపిఎం, సిఐటియు నాయకులు పోరాట ఫలితమేనని, అక్కడ పనిచేసే కార్మికులు, ఉద్యోగస్తులు అంటున్నారు. నెల్లూరు నగరంలో సిపిఎం కృషి ఫలితంగా సుమారు 25 కాలనీలు ఏర్పాటు చేశారు. సుమారు 20వేల మందికి ఇంటి సలాలిచ్చారు. అందులో సుమారు 80 నుండి లక్షమంది పేదలు నివాసాలుంటున్నారు.

ఇంత పెద్దఎత్తున నగర, శివారు ప్రాంతాలంటే ప్రభుత్వాలు పెద్దగా పట్టించుకోలేదు. కాంగ్రెస్, టిడిపి, వైసిపి ప్రభుత్వాల్లో శివారు ప్రాంతాల్లో ప్రజలకు స్కూళ్లు, మంచినీరు, వీధి ధీపాలు, రోడ్లు, వంటి మౌలిక సదుపాయాలు కల్పించాలని అనేకపోరాటాలు నిర్వహించారు. ఇప్పుడు అన్ని కాలనీల్లో కనీసవతులు ప్రభుత్వాలు కల్పిస్తున్నాయి. నెల్లూరు జిల్లాకే తలమానికంగా వైద్యంలో విప్లవం తీసుకొచ్చిన డాక్టర్ రామచంద్రారెడ్డి వైద్యశాల నిర్మాణం, అబివృద్ధిలో సిపిఎం ఉంది. నిత్యం వందలాది మంది వైద్యసేవలు పొందుతున్నారు. పేదలకు ఏ జబ్బు చేసినా ఈ ఆసుపత్రి గుర్తుకు వచ్చి, 70 సంవత్సరాలుగా నడుస్తోందంటే అక్కడ పనిచేసే డాక్టర్లు, సిబ్బంది అంకిత భావం. డాక్టర్ శేషారెడ్డి మరణం అనంతరం అపోలో ఆసుపత్రి ఎదురుగా నిర్మించిన డాక్టర్ జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రం విద్య, వైద్యం, సాంస్కృతిక రంగాలకు కేంద్రంగా ఉంది. సామాన్య, మధ్య తరగతి ప్రజల కోసం నిర్మించిన మందిరం ఉపయోగపడుతోంది. అపోలో ఆస్పత్రి పక్కన ఏర్పాటు చేసిన ఆదర్శ పాఠశాల పేద పిల్లలకు మంచి విద్య అందిస్తోంది. దాని వెనుక సిపిఎం పాత్ర ఉంది. నెల్లూరు అభివృద్ధి లోనూ, వైద్యం అందించడంలోనూ, శివారు ప్రాంతాలు, పరిశ్రమల ఏర్పాటు అన్ని విషయాల్లో సిపిఎం నిర్వహించిన పాత్ర కీలకమైంది.

ఆక్రమణకు గురవుతున్న ప్రాంతం

యథేచ్ఛగా ఆక్రమణలు

ప్రజాశక్తి-ఎఎస్‌పేట

అనుమసముద్రంపేట గ్రామంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన దొరసానమ్మ, ఖాజా నాయబ్ రసూల్ దర్గా ప్రదేశంలో యథేచ్ఛగా ఆక్రమణలు జరుగుతున్నాయని సిపిఎం మండల కార్యదర్శి మొగల్ నిస్సార్ అహ్మద్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత సంవత్సరం అనుమసముద్రంపేట దర్గా సెంటర్‌లో గత ప్రభుత్వం సర్వే నిర్వహించామని, కానీ ఇంతవరకు ఆ పనులు పూర్తి కాలేదన్నారు. అక్కడ స్థానికంగా ఉన్న షాపు యజమానులు అక్రమంగా ముందుకొస్తూ, దర్గాకు వచ్చే భక్తులకు, వాహనాలు వెళ్లడానికి, షాపింగ్ చేయడానికి వీలుగా లేదని, రాకపోకలకు కూడా తీవ్ర అసౌకర్యంగా ఉంటుందని తెలియజేశారు. కావున ఈ విషయాన్ని అధికారులు, నాయకులు గుర్తించి, రోడ్డు విస్తరణ పనులను త్వరితన పూర్తి చేయాలని పత్రికాముఖంగా తెలియజేశారు. కార్యక్రమంలో మాజీ సిపిఎం కార్యదర్శి సయ్యద్ అస్లాం, సిఐటియు నాయకులు గయాజ్, సిపిఎం నాయకులు దిలియాజ్, సలాం, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఆలయ ఇఒ మహ్మద్‌హుస్సేన్

దర్గా అభివృద్ధికి ప్రత్యేక చొరవ

ప్రజాశక్తి-ఎఎస్‌పేట

అనుమసముద్రంపేటలో వెలిసిన ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ హజరత్ ఖాజా రహమతుల్లా నాయబ్ రసూల్ స్వాముల వారి దర్గా అభివృద్ధికి రాష్ట్ర వక్ఫ్‌బోర్డ్ చైర్మన్ హాజీ షేక్ అబ్దుల్ అజీజ్ దర్గా అభివృద్ధికి ప్రత్యేక దృష్టి చూపుతున్నారని, దర్గా ఇఒ షేక్ మహమ్మద్ హుస్సేన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దర్గాలో పలురకాల విధులు నిర్వహిస్తున్న 29 మంది సిబ్బందికి, 20శాతం జీతాలు పెంచుతూ ఉత్తరంలో జారీ చేశారని, గత పాలకులు నియమించిన ఉద్యోగస్తులను వక్ఫ్‌బోర్డు అంగీకారం తెలిపిందన్నారు. ఆక్రమిత వక్ఫ్‌బోర్డ్ ఆస్తులపై గట్టి చర్యలు తీసుకోవాలని చైర్మన్ అజీజ్ సూచించారని తెలిపారు. అందులో భాగంగానే ఎఎస్‌పేట టౌన్‌లో పేర్లమాన్యం మండల పరిధిలోని శ్రీకొలను, హసనాపురం గ్రామాలలోని స్థలాలను 30 సంవత్సరాలు లీజులకు ఇవ్వడానికి, నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్లు తెలిపారు. ఏ విధంగా కొన్ని శిథిలావస్థకు చేరిన విశ్రాంతి గృహాలను కూల్చి, నూతన రూములకు టెండర్లను త్వరలో పిలువనున్నట్లు తెలిపారన్నారు. ఉద్దేశం పూర్వకంగా మూసేసిన మూడు సంవత్సరాల చరిత్ర కలిగిన దర్గా తూర్పు పక్కన ఉన్న దారిని, పునరుద్ధరించడానికి చర్యలు తీసుకుంటున్నట్లు చైర్మన్ తెలిపారన్నారు. ఉచిత మాదరసాలో ప్రతి ఆదివారం ప్రత్యేక భోజనాన్ని ఏర్పాటు చేసి అందిస్తామని దర్గాకు తమవంతు కృషి చేస్తామని చైర్మన్ తెలిపినట్లు ఇఒ పత్రికాముఖంగా తెలియజేశారు. అలాగే గ్రామస్తులు ఎవరైనా దర్గాకు సంబంధించిన ఎలాంటి సలహాలు, సూచనలు ఇచ్చిన తీసుకుంటామని తెలిపారు.

విద్యార్థులకు బ్యాగులు పంపిణీ

ప్రజాశక్తి-దగదర్తి

మండల పరిధిలోని అనంతవరం పంచాయతీ పరిధిలోని లైన్స్‌నగర్ కాలనీ అంగన్‌వాడీ కేంద్రం, ప్రాథమిక పాఠశాలలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా ఆదివారం విద్యార్థులకు గోపసాని వందన బ్యాగులను ఆదివారం పంపిణీ చేశారు. గోపసాని వందన ఇటీవల కజకిస్తాన్ దేశంలో ఎంబిబిఎస్ పూర్తిచేసుకుంది. అనంతరం ఇండియాలో నిర్వహించే ఎఫ్ఎంజిఇ పరీక్షల్లో కూడా ఉత్తీర్ణురాలైన సందర్భంగా విద్యార్థులకు బ్యాగులు పంపిణీ చేశారు. అనంతరం అక్కడికి విచ్చేసిన గ్రామస్తులు మాట్లాడుతూ గోపసాని రమేష్ ఎంతో కష్టపడి చదివించినందుకు తండ్రిపేరు నిలబెట్టిన గొప్ప కూతురు అని కొనియాడారు. కార్యక్రమంలో సర్పంచ్, పాఠశాల ఉపాధ్యాయులు ఆదిశేషయ్య, మనోహర్, తోటి ఉపాధ్యాయురాలు, గ్రామానికి చెందిన పెద్దలు తోకల ఎలమందయ్యా, నరహరి హరిబాబు, పొడమేకల కొండయ్య, గోపసాని పెంచలయ్య, అంగన్‌వాడీ కార్యకర్తలు, గ్రామస్తులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

చిన్నారులకు బ్యాగులు అందజేస్తున్న దృశ్యం

అంబేద్కర్‌కు సిపిఎం ఘన నివాళి

ప్రజాశక్తి-అనంతసాగరం

గణతంత్ర దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి సిపిఎం, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంబేద్కర్ విగ్రహానికి జన విజ్ఞాన వేదిక నాయకులు వేము పెంచలయ్య, సిపిఎం మండల కార్యదర్శి అన్వర్‌బాషా పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి అన్వర్‌బాషా మాట్లాడుతూ భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన ఈ దినాన్ని గణతంత్ర దినోత్సవంగా జరుపుకుంటున్నామని తెలిపారు. రాజ్యాంగ పీఠికను చదవడం, జాతీయ జెండాను ఆవిష్కరించడం ముఖ్య ఉద్దేశమన్నారు. భారత రాజ్యాంగం ప్రమాద స్థితిలో ఉందని, లౌకిక రాజ్యాంగాన్ని రద్దు చేయాలని ఆలోచనలో అనేక శక్తులు పని చేస్తున్నాయని, భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవడంలో ప్రతి దేశపౌరుడు తన కర్తవ్యంగా తన బాధ్యతగా స్వీకరించాలన్నారు. రాజ్యాంగ విలువలను తుంగలో తొక్కేసి ప్రజాస్వామ్యాన్ని కూని చేసే ప్రభుత్వాలు కేంద్రంలో, రాష్ట్రంలో ఉన్నాయన్నారు. ప్రతిఒక్కరూ లౌకికవాదానికి కట్టుబడి ఉండే వారికి మద్దతు ఇవ్వాలని లౌకిక రాజ్యాంగాన్ని కాపాడుకునే

పోరాటంలో దేశప్రజలు భాగస్వామ్యం కావాలన్నారు. ఈ అమూల్యమైన రాజ్యాంగ ఉండడం వల్ల దేశంలో కార్మిక వర్గానికి, పేద ప్రజలకు, బడుగు, బలహీన వర్గాలకు ఎంతో అండగా ఉందన్నారు. వారి హక్కులను సాధించుకోవడంలో సమ్మెలు చేయడం కూడా రాజ్యాంగం కల్పించిన హక్కు అన్నారు. దేశంలో కార్మిక, కర్షక, మేధావుల ఐక్యత వర్ధిల్లాలి అన్నారు. అనంతరం రాజ్యాంగ పీఠిక చదివి ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో సిపిఎం గిరిజన కాలనీ శాఖ కార్యదర్శి నాగులూరు వెంకటేష్, మస్తాన్, అఖిల్, మస్తాన్, జలీల్ పాల్గొన్నారు.

పలుచోట్ల గణతంత్ర దినోత్సవ వేడుకలు

జెండా వందనం చేస్తున్న ఆర్‌డిఒ పావని

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : గణతంత్ర దినోత్సవ స్ఫూర్తితో ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తామని ఆర్‌డిఒ బి.పావని పేర్కొన్నారు. ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ఆర్‌డిఒ కార్యాలయం ప్రాంగణంలో ఆమె జాతీయ పతాకాన్ని ఎగరవేశారు. అనంతరం విద్యార్థులకు చాక్లెట్లు ఆమె స్వయంగా పంచిపెట్టారు. అనంతరం డివిజన్ పరిధిలో ఉత్తమ సేవలు అందించిన పలువురు తహశీల్దార్లు, ఉద్యోగులకు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఆత్మకూరు డిఎస్‌పి కార్యాలయంలో సిఐ గంగాధర్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా పోలీసులు గౌరవవందనం చేశారు. ఆత్మకూరు మున్సిపల్ కార్యాలయం వద్ద కమిషనర్ గంగా ప్రసాద్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఆత్మకూరులోని ఇరిగేషన్ కార్యాలయంలో ఇఇ వెంకటేశ్వర్లు జాతీయపతాకాన్ని ఎగురవేశారు. ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిడిఒ ఐజాక్‌ప్రవీణ్, పంచాయతీరాజ్ సబ్ డివిజన్ కార్యాలయంలో డిఇ ఏడుకొండలు, ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని 3వ వార్డు అంగన్‌వాడీ కేంద్రంలో కార్యకర్త షకీలా, మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయంలో ఎంవిఐ రాములు గణతంత్ర వేడుకలను నిర్వహించారు.

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఆత్మకూరులోని మాజీ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ సిహెచ్ ఆదిశేషయ్య, పట్టణ అధ్యక్షులు నాగులపాటి ప్రతాప్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. కార్యక్రమంలో నాయకులు నోటి వినయ్‌కుమార్ రెడ్డి, ఆంధ్రా సుబ్బారెడ్డి, కౌన్సిలర్ కామాక్షయ్య నాయుడు, కొండా వెంకటేశ్వర్లు, ముతీవర్, ఇందూరు సురేంద్రరెడ్డి, వాశిపల్లి లక్ష్మీరెడ్డి, కొప్పోలు వెంకటేశ్వర్లు, నందవరం ప్రతాప్, వెంగళరెడ్డి, బాలచెన్నయ్య, సుబ్బారెడ్డి, చిల్లూరు వెంకటేశ్వర్లు, సుబ్బయ్య, కల్పనా రెడ్డి, హేమ, జమ్ము, వెంకటేశ్వర్లు, వినోద్, సుబ్రమణ్యం రెడ్డి, యువత, విద్యార్థి విభాగ నాయకులు ఉన్నారు.

ఎఎస్‌పేటలో..

ప్రజాశక్తి-ఎఎస్‌పేట : తహశీల్దారు కార్యాలయంలో తహశీల్దారు శ్రీరామకృష్ణ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ సందర్భంగా ఆదివారం జెండా వందన కార్యక్రమం నిర్వహించారు. అదేవిధంగా ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిడిఒ పి.ప్రసన్నకుమారి, మండల విద్యా వనరుల కేంద్రంలో ఎంఇఒ-2 సాయిప్రసాద్, వెలుగు కార్యాలయంలో పి.సతీష్ కుమార్, పోలీస్ స్టేషన్లో ఎస్‌ఐ ఎ.సైదులు జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు.

బోగోలులో..

ప్రజాశక్తి-బిట్రగుంట : బోగోలు తహశీల్దార్ కార్యాలయం తహశీల్దార్ సురేష్‌బాబు, ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిడిఒ సుబ్రహ్మణ్యం, పోలీస్ స్టేషన్‌లో ఎస్‌ఐ బొజ్జ నాయక్ ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యాలయాల్లో త్రివర్ణ పతాకంను ఎగరవేసి చాక్లెట్లు పంచిపెట్టారు.

రామిరెడ్డి సుబ్బరామిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో 76వ గణతంత్ర దినోత్సవాన్ని ఇసిఇ డిపార్ట్మెంట్, ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లు సంయుక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల డైరెక్టర్ డాక్టర్ కె.రాజారెడ్డి ప్రిన్సిపాల్ డాక్టర్ పివిఎస్ రెడ్డి అతిథులుగా పాల్గొని త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. కార్యక్రమంలో కళాశాల ఎఒ ఆర్‌వి రమణారెడ్డి, ఎన్‌ఎస్‌ఎస్ కిరణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

జలదంకిలో...

ప్రజాశక్తి-జలదంకి : మండలంలోని అన్నవరం యుపి స్కూల్‌లో ఆదివారం గణతంత్ర దినోత్సవ వేడుకలను పాఠశాల చైర్మన్ వేల్పుల సుకన్య అధ్యక్షతన, స్థానిక సర్పంచ్ గుమ్మడి మార్తమ్మ, టీచర్ చిన్నరాములు ఘనంగా నిర్వహించారు. అనంతరం పాఠశాలలో నిర్వహించిన ఆటలపోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు.

దుత్తలూరులో..

ప్రజాశక్తి-దుత్తలూరు : మండలంలోని ప్రభుత్వ పాఠశాలలు, పోలీస్ స్టేషన్, తహశీల్దార్ కార్యాలయాల్లో ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను తహశీల్దార్ నాగరాజు, ఎస్‌ఐ పి.ఆదిలక్ష్మి 17 పంచాయతీల ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా జాతీయ త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి జెండా వందనం చేశారు.

దగదర్తిలో..

ప్రజాశక్తి-దగదర్తి : స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. తొలుత తహశీల్దార్ పి.కృష్ణ జాతీయజెండా ఎగరవేసి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర దినోత్సవానికి గణతంత్ర దినోత్సవానికి గల తేడాను విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో ఎంపిడిఒ వెంకటేశ్వర్లు, దగదర్తి ఎస్‌ఐ జంపాని కుమార్, అగ్రికల్చర్ ఎఒ ఎస్‌కె రహీం, ఎంఇఒ భాస్కర్, వెలుగు ఎపిఎం లలిత, హౌసింగ్ ఎఇ హేమంత్, విద్యుత్ ఎఇ దస్తగిరి, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

వింజమూరులో..

ప్రజాశక్తి-వింజమూరు : మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ ప్రయివేట్ కార్యాలయాలలో పాఠశాలలో గణతంత్ర దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎంపిడిఒ, తహశీల్దారు పోలీస్ స్టేషన్, ప్రభుత్వ పాఠశాలలు, పంచాయతీ కార్యాలయాల్లో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమాల్లో జెడ్‌పిటిసి గణపం బాలకృష్ణారెడ్డి, పంచాయతీ సర్పంచి ఎన్.సుజనా, కార్యదర్శి శివకుమార్, సచివాలయం సిబ్బంది, పంచాయతీ సిబ్బంది, విద్యార్థులు ప్రజలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-అనంతసాగరం : 76వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా మండల పరిషత్ కార్యాలయంలో పరిపాలన అధికారి ఎస్‌కె మస్తాన్ జెండా ఆవిష్కరించారు. ముఖ్యఅతిథిగా మండల పరిషత్ అధ్యక్షులు పెయ్యల సంపూర్ణమ్మ, మండల ఉపాధ్యక్షులు అల్లంపాటి సుధాకర్ రెడ్డి, ఎంఇఒ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాశక్తి-సంగం : గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆదివారం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయంలో సిఐ వేమారెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరణ చేశారు. తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ సోమ్లా నాయక్, పోలీస్ స్టేషన్‌లో ఎస్‌ఐ రాజేష్, ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిడిఒ షాలెట్ జెండాలను ఆవిష్కరణ చేశారు.

ఉదయగిరిలో..

ప్రజాశక్తి-ఉదయగిరి : మండల పరిధిలో పలుచోట్ల 76వ గణతంత్ర దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అన్ని ప్రభుత్వ ప్రయివేట్ పాఠశాలలో కార్యాలయాలు జూనియర్ సివిల్ కోర్ట్ ఆవరణంలో జడ్జి జె.అంజయ్య, తహశీల్దార్ ఎం.సుభద్ర, ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిడిఒ అప్పాజీ మండల విద్యావనుల కేంద్రంలో ఎంఇఒ తోట శ్రీనివాసులు, అటవీ శాఖ కార్యాలయంలో కుమార్ రాజా, మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో ఆంజనేయనాయక్, గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ పావులూరి సామ్రాజ్యం, గండిపాలెం ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు, పట్టణంలోని షబీర్ కాలనీ ప్రాథమిక ఉర్దూ పాఠశాలలో గాజులు మున్న బిజ్జంపల్లిలో ప్రధానోపాధ్యాయులు నాయబ్ ఆధ్వర్యంలో సర్పంచ్ లక్కు రవణమ్మ స్కూల్ కమిటీ చైర్మన్ సభ్యులు నాయబ్ లతో జాతీయ జెండాను ఎగురవేశారు.

మర్రిపాడులో...

ప్రజాశక్తి-మర్రిపాడు : 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను అధికారులు, ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ అనిల్‌కుమార్ యాదవ్, మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపిడిఒ నాగేశ్వర ప్రసాద్, పోలీస్ స్టేషన్‌లో ఎస్‌ఐ శ్రీనివాస రావు, మండల విద్యావనరుల కేంద్రంలో విద్యాశాఖ అధికారి ధనలక్ష్మి, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ప్రిన్సిపాల్ లక్ష్మీదేవి, మోడల్ స్కూల్‌లో ప్రిన్సిపాల్ లక్ష్మీనారాయణ, జవహర్ నవోదయ విద్యాలయంలో ప్రిన్సిపాల్ పెత్తన సామి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, ఎంపిపి ప్రాథమిక పాఠశాలల్లో, వసతి గృహాల్లో జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం విద్యార్థులకు స్వీట్లు పంచిపెట్టారు.

పశు వైద్య శిబిరం

ప్రజాశక్తి-ఎఎస్‌పేట

మండలంలో చిరమణ పశు వైద్యాధికారి షేక్.అబ్దుల్ రహీం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో డాక్టర్ మాట్లాడుతూ 28మంది రైతులకు సంబంధించిన 42 పశువులకు చికిత్స అందించారు. నాలుగు పశువులకు గర్భకోశ వ్యాధులకు చికిత్స చేశారు. అదేవిధంగా గొర్రెలు, మేకలు, దూడలు, పాడి పశువులకు, నట్టల నివారణ మందును తాపించారు. కార్యక్రమంలో పశుసంవర్థక సహాయకులు అస్గర్, చంద్రబాబు, ఖాజా నవాజ్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

రూ.60లక్షలతో సిమెంటు రోడ్డు నిర్మాణం

ప్రజాశక్తి-దగదర్తి

మండల పరిధిలోని చెన్నూరు పంచాయతీలోని కట్టుబడిపాలెంలో రూ.60లక్షలతో సిమెంటురోడ్డు ఎంఎల్‌ఎ దగ్గుమాటి.వెంకట కావ్య కృష్ణారెడ్డి ప్రారంభించారు. ఆదివారం కట్టుబడిపాలెం గ్రామంలో ఆత్మీయ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలాన్ని అభివృద్ధికి చేసేందుకు కట్టుబడి ఉన్నానని ఆ దిశగా ప్రణాళికలు రూపొందించి అధికారులకు ఆదేశాలు జారీ చేస్తున్నానన్నారు. బుచ్చి రోడ్డును త్వరలోనే పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అనంతరం కట్టుబడిపాలెం గ్రామంలో, గిరిజన కాలనీలో టిడిపి జెండాను ఆవిష్కరించారు. మండలంలో మంజూరై ఉన్న సిమెంట్ రోడ్లను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. కూటమి ప్రభుత్వంలో ప్రభుత్వ అందిస్తున్న సూపర్‌సిక్స్ పథకాలను అందరికీ అందేలా ఆయా గ్రామాల్లోని కూటమి నాయకులు చొరవ తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి అలహరి సుధాకర్, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పమిడి రవికుమార్ చౌదరి, మండల టిడిపి కన్వీనర్ అల్లం హనుమంత రావు, చెన్నూరు పంచాయతీ టిడిపి నాయకుడు పావన మల్లికార్జున్‌రెడ్డి, జనసేన నాయకుడు వెంకట్, తదితరులున్నారు.

శిలాఫలకం ఆవిష్కరిస్తున్న ఎంఎల్‌ఎ కావ్య క్రిష్ణారెడ్డి


ప్రశంసాపత్రం అందుకుంటున్న తహశీల్దారు నాగరాజు

తహశీల్దార్‌కు ప్రశంసాపత్రం అందజేత

ప్రజాశక్తి దుత్తలూరు

ఉత్తమ సేవలందించిన దుత్తలూరు తహశీల్దార్ యనమల నాగరాజు ఆదివారం ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు. రిపబ్లిక్ దినోత్సవం సందర్భంగా కావలి ఆర్‌డిఒ కార్యాలయంలో ఆర్‌డిఒ వంశీకృష్ణ చేతుల మీదుగా ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు. అనంతరం ఆయన్ను తహశీల్దార్ కార్యాలయ సిబ్బంది, ఉద్యోగులు, ఇతర అధికారులు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

ప్రకాశంలో కళాశాలలో

'ప్రకాశం'లో ప్రజాస్వామ్య దినోత్సవం

ప్రజాశక్తి-కందుకూరు

2025 ప్రజాస్వామ్య దినోత్సవం ప్రకాశం కళాశాలలో ఘనంగా నిర్వహించారు. కాలేజ్ డైరక్టర్ డాక్టర్ కే. విజయ్ శ్రీనివాస్ జాతీయ పతాకాన్ని ఎగరేసి, ఎన్.సి.సి కేడెట్‌ల, విద్యార్థుల సమక్షంలో ప్రసంగించారు. ఆయన విద్యార్థులు దేశభక్తిని పెంపొం దించుకోవాలని, రాజ్యాంగం ద్వారా అందిన హక్కులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తెలంగాణ డైరెక్టరేట్ నుంచి నుండి 150 ఎన్.సి.సి క్యాడెట్‌లు, వీరిలో 100 పురుషులు, 50 మహిళలు, రాజస్థాన్‌లోని ఉదయపూర్ క్యాంప్‌నకు వెళ్లారు. ఈ క్యాంప్‌లో ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాల ఎన్.సి.సి క్యాడెట్ జెయుఒ ప్రియంవద పాల్గొనడం గర్వకారణమని డాక్టర్ కే. విజయ్ శ్రీనివాస్ పేర్కొన్నారు. ప్రిన్సి పల్ డాక్టర్ సి.హెచ్. రవి కుమార్ మాట్లాడుతూ ప్రకాశం మేనేజ్మెంట్ విద్యార్థుల అభివద్ధి కోసం చేపడుతున్న చర్యలు అభినం దనీయమైవన్నారు. ప్రిన్సిపల్‌తోపాటు వైస్ ప్రిన్సిపాల్ వి.హరి బాబు ఎన్.సి.సి నిర్వహకులు అకాడమిక్ ఇన్ ఛార్జిఎస్ మీరావలి ఉన్నారు.

సిపిఎం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-విడవలూరు

సిపిఎం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఆటో ప్రచారం చేస్తూ కరపత్రాలు పంచుతున్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి తలారి సురేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు తుళ్లూరు గోపాల్, మండల కమిటీ సభ్యులు బడుగు సుబ్బయ్య, మడపర్తి అంకయ్య, కుడుముల మోహన్, ఎస్‌కె ఖాదర్ మస్తాన్, దాసరి ఏడుకొండలు, సుధాకర్, ఏనేటి రఘురామయ్య, కార్యకర్తలు పాల్గొన్నారు.

బాలకృష్ణకు శుభాకాంక్షలు

ప్రజాశక్తి-కందుకూరు

నందమూరి బాలకష్ణ పద్మభూషణ్ పురస్కారం ప్రకటించడం హర్షణీయమని ఎంఎల్‌ఎ ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. బాలకష్ణ తండ్రికి తగ్గ తనయుడుగా వెలుగొందు తున్నారని కొనియాడారు. సేవే పరమావధిగా కేన్సర్ రోగులకు ఆధునిక వైద్యసేవలందిస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారన్నారు. ఆయనకు పద్మభూషణ్ పురస్కారం రావడం తెలుగు ప్రజలకు గర్వకా రణమన్నారు. బాలకృష్ణకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు.

జీతాల పెంపుపై హర్షం

ప్రజాశక్తి-ఎఎస్‌పేట: మండల పరిధిలోని పుణ్యక్షేత్రమైన శ్రీ హజరత్ ఖాజా రహమతుల్లా నాయబ్ రసూల్ స్వామి వారి దర్గాలో పనిచేస్తున్న ఉద్యోగుల జీతాలు పెంపుపై ఆ సంఘం నాయకులు సిహెచ్ చిన్నబయ్య, షేక్ ఖాజాహుస్సేన్, దర్గా ఇఒ షేక్.మహమ్మద్ హుస్సేన్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దర్గాలో విధులు నిర్వహిస్తున్న 29మంది దర్గా ఉద్యోగస్తులకు 20శాతం జీతాలు పెంచుతూ రాష్ట్ర వక్ఫ్‌బోర్డు చైర్మన్ అజీజ్ ఆ మేరకు ఉత్తర్వులను జారీ చేయించినందుకు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో దర్గా కమిటీ సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు చదువే ఆయుధం



కొడవలూరులో

ప్రజాశక్తి-కొడవలూరు

విద్యార్థులకు చదివే ఆయుధమని పూర్వ విద్యార్థులు అన్నారు. వారు గణతంత్ర దినోత్సవం సందర్భంగా యల్లాయపాలెంలోని ఎన్ పి ఆర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారంనాడు గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు ఆటల పోటీలు వ్యాసరచన వక్తత్వ పోటీలు నిర్వహించి దాదాపు 100 మంది విద్యార్థులను విజేతలగా ఎంపిక చేశారు. పోటీలలో విజేతలైన వందమంది విద్యార్థులకు పాఠశాల పూర్వ విద్యార్థి పి వెంకట్ రాజేష్ సుప్రజ బహుమతులు అందజేశారు. చదువు విలువను తెలియజేస్తూ భవిష్యత్తులో ప్రతిభావంతులైన విద్యార్థులకు నగదు బహుమతి, సాంప్రదాయ బద్ధమైన సంక్రాంతి సంబరాలకు సహకారం అందిస్తామని కుటుంబ సమేతంగా వారు ప్రకటించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపా ధ్యాయులు మోహన్ రామలింగయ్య, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందాం

ప్రజాశక్తి-నెల్లూరు

గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని కెవిపిఎస్ జిల్లాకమిటీ ఆధ్వర్యంలో వి ఆర్ సి సెంటర్ లోని బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం భారత రాజ్యాంగ పీఠికను చదివి ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి ఆలూరు. తిరుపాలు మాట్లాడుతూ నేడు కేంద్రం లోని బిజెపి ప్రభుత్వం రాజ్యాంగం లోని మూలస్తంబాలైన ప్రజాస్వామ్యం లౌకికతత్వం, ఫెడరలిజం, సామ్యవాదాలను దెబ్బతీసేలా వ్యవహరిస్తున్నాయన్నారు. దీనిలో భాగంగానే ఈ మధ్య రాజ్యసభలో బిఆర్ అంబేద్కర్‌ను హోంమంత్రి అమిత్ షా అవమానిస్తూ మాట్లాడార ని దేశంలోని

ప్రతిజ్ఞ చేస్తున్న దృశ్యం

రాజ్యాంగ సంస్థలనీ వ్యవస్థల్ని నాశనం చేస్తున్నారన్నారు. కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరి పైన ఉందన్నారు. కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు నేలపాటి రఘురామయ్య, సభ్యులు మస్తానయ్య, ఎస్కే గౌస్, డివిఎంసి మాజీ జిల్లా కమిటీ సభ్యులు శేషం సుదర్శన్, తదితరులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు ప్రదానం

ప్రజాశక్తి-కలిగిరి

గణతంత్ర దినోత్సవం సందర్భంగా మదర్ థెరిస్సా మిరాకిల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కలిగిరి లోనే ఉన్నత హైస్కూల్ ప్రాంగణంలో ఆటల పోటీల్లో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్ఐ ఉమాశంకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మదర్ తెరిసా మిరాకిల్ ఫౌండేషన్ ఫౌండర్ శాంసంన్ మాట్లాడుతూ ఉన్నంతలో కొంత సాయం అనే శీర్షికతో తనకు ఉన్న సేవాభావంలో ఎంతోకొంత విద్యార్థులకు వెచ్చించ డంలో ముందు ఉండడం చాలా సంతోషకరంగా ఉందన్నారు. కార్యక్రమంలో

టిడిపి మండల కన్వీనర్ బుజ్జి వెంకటకృష్ణా రెడ్డి, ఈశ్వర్, మోజేష్, నాగరాజు, మహేష్, సాకేత్, శీను, సందీప్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రెండు లారీలు ఢీ-స్వల్పగాయాలు

ప్రజాశక్తి-బిట్రగుంట

ఎదురెదురుగా వస్తున్న రెండు ఢీకొన్న ఘటన ఆదివారం బోగోలు మండలం కప్పరాళ్లతిప్ప గ్రామం వద్ద చోటుచేసుకుంది. వివరాల మేరకు.. ఎంపిడిఒ కార్యాలయం జాతీయ రహదారిపై కావలి నుండి నెల్లూరుకు వెళ్తున్న లారీ అడ్డుగా వచ్చిన కారును తప్పించబోయి పక్కనే ఉన్న డివైడర్‌ను ఢీ కొట్టి ఎదురుగా నెల్లూరు నుండి కావలికి వెళ్తున్న లారీని ఢీకొంది. దాంతో లారీలు ముందు భాగాలు నుజ్జునుజ్జు కావడంతో జాతీయ రహదారిపై భారీ ట్రాఫిక్ ఏర్పడింది. సమాచారం అందుకున్న జాతీయ రహదారి భద్రతా సిబ్బంది వచ్చి దెబ్బలతో ఉన్న లారీ డ్రైవర్, క్లీనర్‌ను మెరుగైన వైద్యం కోసం కావలి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. సమాచారం అందుకున్న బిట్రగుంట పోలీస్ స్టేషన్ ఎస్ఐ బొజ్జ నాయక్ తన సిబ్బందిని పంపి ట్రాఫిక్‌ను పక్కదారి నుంచి పంపించారు. లారీ డ్రైవర్ క్లీనర్ చిన్నపాటి దెబ్బలే తగిలాయని, పాణహాని లేదని పోలీస్ సిబ్బంది తెలిపారు.

కావలిలో జెండా ఎగురవేస్తున్న దృశ్యం

ఘనంగా రిపబ్లిక్ డే

ప్రజాశక్తి-కావలి

ప్రభుత్వ బి. సి బాలుర వసతిగృహంలోని జనతాపేట (నార్త్)వసతి గృహసంక్షేమా ధికారి బండి. కోటిచలపతి రావు ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవం ఘనంగా నిర్వహించారు. తొలుత మువ్వన్నెల జాతీయపతాకా విష్కరణ గావించారు. విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా దంతవైద్య నిపుణులు డాక్టర్ షేక్. ఫయాజ్, షేక్ బాషా, డీవీ రావు హాజరై ప్రసంగించారు. వసతి గృహ విద్యార్థులకు, మిక్సీ, 3కుర్చీలు బహూకరించారు. ప్రభుత్వం మంజూరు చేసిన దుప్పట్లను విద్యార్థులకు అందజేశారు.

నూతన కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి-ఉలవపాడు

ఆర్యవైశ్య సంఘం మండలం నూతన కమిటీ ఎన్నికలు ఆదివారం కృష్ణానగర్ లోని ఆర్యవైశ్యల రామ మందిరంలో ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయి. ఈ ఎన్నికలకు ఉమ్మడి ప్రకాశం జిల్లా ఆర్యవైశ్య సంఘం నాయకులు ఎన్నికల అధికారిగా మువ్వల శ్రీనివాసులు, చెక్క వెంకట కేశవరావు, చెక్క సుబ్బరాయుడు పాల్గొని నూతన కార్యవర్గ కమిటీని ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గ ఎన్నికల్లో గౌరవ అధ్యక్షులుగా పోకూరి. శ్రీధర్, మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులుగా బాపనపల్లి సుబ్రహ్మణ్యం, ఉపాధ్యక్షులుగా బలస సురేషు కుమార్, కార్యదర్శిగా పొన్నూరి రామాంజనేయులు, తదితరులను ఎన్నుకున్నారు.

పశువైద్యాధికారికి అవార్డు

ప్రజాశక్తి-కందుకూరు

కందుకూరు మండల పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ సుదర్శి సుధాకర్‌కు 76 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ వెటర్‌నరీ అసిస్టెంట్ సర్జన్‌గా కలెక్టర్ అనంద్ నుంచి అవార్డు అందుకున్నారు. సుధాకర్ మాట్లాడుతూ తన సేవలను గుర్తించి అవార్డు అందించినందుకు కలెక్టర్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఆయనకు పలువురుఅభినందనలు తెలిపారు.

రెపరెపలాడిన జాతీయ జెండా

ప్రజాశక్తి కొడవలూరు

గణతంత్ర వేడుకల సందర్భంగా మండలం లోని ఎంపీడీఓ, తహశీల్దార్, పోలీస్ స్టేషన్ మండలంలోని ప్రాథమిక ప్రాథమిక ఉన్నత జిల్లా పరిషత్ హై స్కూల్ లలో జాతీయ జెండాను ఎగురవేసి రెపరెపలాడించారు. కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు మిఠాయిలు పంచిపెట్టారు. స్వాతంత్ర పోరాట యోధులు గురించి విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో ఎమ్మార్వో స్ఫూర్తి రెడ్డి, ఎంపీడీవో వెంకట సుబ్బారావు, ఎస్ఐ కోటి రెడ్డి, ఎంఇఒ వసంత కుమారి, ఇఒపిఆర్‌డి సాయి ప్రసాదు పాల్గొన్నారు.

కార్పొరేషన్ కార్యాలయంలో..

పలుచోట్ల గణతంత్ర దినోత్సవ వేడుకలు

ప్రజాశక్తి-నెల్లూరు :నగరంలోని ఎస్పి క్యాంపు కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎస్పి జి.కృష్ణకాంత్ మొదట క్యాంప్ ఆఫీసులో జాతీయ పతాకావిష్కరణ చేశారు.

ఇందిరాభవన్‌లో :నగరంలోని ఇందిరా భవన్‌లో (జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం) గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. డిసిసి అధ్యక్షులు చేవూరు దేవకుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. గణతంత్ర వేడుకల్లో భాగంగా జాతీయ జెండాను చేవూరు దేవకుమార్‌రెడ్డి ఆవిష్కరించారు. ఆవిష్కరించి మాట్లాడారు. నాయకులు ఉడతా వెంకట్రావు యాదవ్,ఫయాజ్, ఏటూరు శ్రీనివాసులు రెడ్డి, బాల సుధాకర్, మోహన్ రెడ్డి, హుస్సేన్ బాషా, అల్లాద్దీన్, గణేష్, రాజేష్ రెడ్డి, రహమాన్, శ్రీరాములు, చంద్రశేఖర్ రెడ్డి, సీతా సుబ్బారావు ఉన్నారు.

జనసేన కార్యాలయంలో.. నగరంలోని గోమతి నగర్ ప్రాంతంలోని జనసేన పార్టీ జిల్లా కార్యాలయంలో జనసేన నాయకులు గణతంత్ర దినోత్సవ సందర్భంగా త్రివర్ణ పతాకం ఎగురవేసి ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఎపి టిడ్కో చైర్మన్ వేములపాటి అజయకుమార్ సూచనలతో జనసేన పార్టీ సీనియర్ నాయకులు నూనె మల్లికార్జున యాదవ్ ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహించారు.

కలెక్టరేట్‌లో .. గణతంత్ర దినోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ ప్రాంగణంలోని జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహానికి జాయింట్ కలెక్టర్ కార్తీక్ పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. డిఆర్‌ఓ ఉదయభాస్కర్, కలెక్టరేట్ పరిపాలన అధికారి విజయ్ కుమార్, జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి సదారావు, జిల్లా సహకార శాఖ అధికారి గురప్ప పాల్గొన్నారు. నగర పాలక సంస్థలో కమిషనర్ సూర్యతేజ జెండా ఆవిష్కరణ చేశారు.

జెండా ఆవిష్కరిస్తున్న సిపిఎం నాయకులు

డైకాస్ రోడ్ సెంటర్‌లో.. రూరల్ నియోజకవర్గం పరిధిలోని డైకాసోడ్ సెంటర్లో జాతీయ జెండాను ఆవిష్కరణగావించారు. సిపిఎం రూరల్ కార్యదర్శి బత్తల కష్ణయ్య మాట్లాడుతూ భారతదేశస్వాతంత్రం కోసం మహాత్మా గాంధీ,భగత్ సింగ్, అల్లూరి సీతారామరాజు, పుచ్చలపలి సుందరయ్య, సుభాష్ చంద్రబోస్ తదితర నాయకులు వేలాదిమంది అమరులైనరన్నారు. కానీ నేడు గాంధీని చంపిన గాడ్సే వారసులు, అంబేద్కర్ అవమానించే ముష్కరులు దేశాన్ని పాలించడం విచారకరమన్నారు. సిపిఎం నెల్లూరు రూరల్ కార్యదర్శివర్గ సభ్యులు కొండా ప్రసాద్, ఎస్కె ఖలీల్, ఆటో యూనియన్ నాయకులు ఎస్కే షాన్వాస్, డివైఎఫ్ఐ నాయకులు ఎస్కే ఎగ్బాల్ ఉన్నారు.

కమిషనర్‌కు పురస్కారం

ప్రజాశక్తి-నెల్లూరు :నగర పాలక సంస్థలో కమిషనర్‌గా సూర్యతేజ బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచి తన విధి నిర్వహణలో అత్యుత్తమ ప్రతిభను కనపరుస్తూ, ప్రజలకు విశిష్ట సేవలందించినందుకు కలెక్టర్ ఒ . ఆనంద్ పురస్కారం అందజేశారు. ఆదివారం 76 వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని స్థానిక పోలీస్ పెరేడ్ గ్రౌండ్ లో కలెక్టర్ చేతుల మీదుగా కమిషనర్ ప్రశంసాపత్రం అందుకున్నారు.

నేటి నుంచి 'సింహపురి' సాంస్కృతికోత్సవాలు

ప్రజాశక్తి-నెల్లూరు

ఫిబ్రవరి 1,2,3 తేదీల్లో మూడు రోజుల పాటు నగరంలో సిపిఎం రాష్ట్ర 27వ మహాసభలు నిర్వహిస్తున్న నేపథ్యంలో నేటి నుంచి మూడు రోజుల పాటు ముత్తుకూరు గేట్ సెంటర్‌లో సింహపురి సాంస్కృతిక ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి.వెంకటేశ్వర్లు, ప్రజానాట్య మండలి రాష్ట్ర కార్యదర్శి ఎస్ అనిల్ పేర్కొన్నారు. ఆదివారం నగరంలోని డాక్టర్ రామచంద్రారెడ్డి భవన్‌లో సాంస్కృతిక కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన పాల్గొని సింహపురి సాంస్కృతిక ఉత్సవాల వివరాలను మీడియాకు వెల్లడించారు. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మహాసభల సందర్భంగా రాష్ట్రంలోని గ్రామీణ వాతావరణ సాంస్కృతిక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లి చైతన్య పరిచేందుకు ఈఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ఉత్సవాలల్లో రాష్ట్రానికి చెందిన పలు ప్రాంతాలకు చెందిన కళాకారులు పాల్గొని ప్రదర్శనలు ఇస్తారన్నారు. మూడు రోజుల ఉత్సవాలు నిర్వహిస్తున్న తరుణంలో మొదటి రోజు కార్యక్రమానికి ప్రముఖ సినీ దర్శకుడు, నిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ హాజరై ప్రారంభిస్తారన్నారు.

కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న నాయకులు

మూడో రోజు కార్యక్రమాలకు తెలంగాణ ప్రజా వాగ్గేయకారులు, ఎంఎల్‌సి గోరేటి వెంకన్న పాల్గొని కళా ప్రదర్శనలను ప్రారంభిస్తారన్నారు. దేశంలో ఉన్న విభిన్న కులాలు , మతాలకు చెందిన సాంస్కృతినంతా ఈ ఉత్సావాలల్లో ప్రదర్శించనున్నట్లు తెలిపారు. మతోన్మాద పార్టీలు కుల, మతాల మధ్య విభేదాలు సృష్టించి, ప్రజల మధ్య భేదాభిప్రాయాలను నెలకొల్పే ప్రయత్నాలు చేస్తున్నాయన్నారు. రాష్ట్రానికి దేశంలోనే ఒక ప్రముఖమైన గుర్తింపు ఉందని,జానపద, హరికథలకు పేరుగాంచిన ప్రాంతంలో మతోన్మాదాన్ని రెచ్చగొట్టి ప్రజల మధ్య చిచ్చుపెట్టేందుకు బిజెపి ప్రయత్నిస్తుందన్నారు. ఆ ప్రయత్నాలను ఎప్పటికప్పుడు అడ్డుకుంటూ ప్రజలను చైతన్య పరుస్తున్నది సిపిఎం ఒక్కటేనన్నారు.



ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.అనిల్ మాట్లాడుతూ నగరంలో సిపిఎం రాష్ట్ర మహాసభలు జరుగుతున్న సందర్భాన్ని పురస్కరించుకొని మూడు రోజుల పాటు సాంస్కృతిక జాతర జరుగుతుందన్నారు. ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ముందుగా సింహపురి సాంస్కృతిక ఉత్సవాలు వివరాలతో రూపొం దించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. సాంస్కృతిక కమిటీ కన్వీనర్ ఎం.పుల్లయ్య, శ్రీనియ్య, విజయ్‌కుమార్, రెహానాబేగం పాల్గొన్నారు.

6వ డివిజన్‌లో..

సిపిఎం జెండాలు ఆవిష్కరణ

ప్రజాశక్తి-నెల్లూరు

సిపిఎం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ నగరంలోని 6వ డివిజన్ పరిధిలో సిపిఎం జెండాను ఆశాఖ సభ్యులు ఏ.నాగయ్య ఆవిష్కరించారు. ఆదివారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఏ.నాగయ్య మాట్లాడారు. సిపిఎం పార్టీ నాయకులు కె. చెంగయ్య,చిరంజీవి ,ప్రసాద్,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

32వ డివిజన్ లో..

32వ డివిజన్ వెంగళరావు నగర్ మెయిన్ రోడ్ లో 2025 ఫిబ్రవరి 1 ,2, 3 తేదీలలో జరుగు సిపిఎం రాష్ట్ర 27వ మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు, సిపిఎం రూరల్ కార్యదర్శి బత్తల కష్ణయ్య, రూరల్ కార్యదర్శివర్గ సభ్యులు కొండా ప్రసాద్,రూరల్ కమిటీ సభ్యులు మఎస్.కె ఖలీల్ ,ఎస్కే శంషాద్,ఆటో యూనియన్ నాయకులు ఎస్కే షాన్వస్, డివైఎఫ్ఐ నాయకులు ఎస్కే. బాజావలి,ఎస్.కె. ఎ క్బాల్, ఎస్ కే. ఖాదర్, మల్లికార్జున, మహేష్ పాల్గొన్నారు.

15వ డివిజన్‌లో..

సిపిఎం 27వ రాష్ట్ర మహాసభల సందర్భంగా నగర కమిటీ పిలుపుమేరకు ఆదివారం 15వ డివిజన్లో సిపిఎం జండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిపిఎం నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు ముఖ్యఅతిథిగా హాజరై జెండాను ఆవిష్కరించారు. సిపిఎం నగర కార్యదర్శ వర్గ సభ్యులు సూర్యనారాయణ , మాజీ ఎస్ఎఫ్ఐ నాయకులు మురళి,రమణారెడ్డి, అల్లపాటి శ్రీనివాసులరెడ్డి, రామకష్ణ, మహేష్, జగన్నాథం, హరి, మల్లి, జగదీష్ రాంబాబు నాగేశ్వరరావు, వెంకటరెడ్డి, ప్రభాకర్ అన్న, సుబ్బమ్మ రవణమ్మ కుమారమ్మ, నాగలక్ష్మి, 15వ డివిజన్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

13వ డివిజన్‌లో..

మహాసభలకు ముస్తాబు..!

సిపిఎం కార్యాలయానికి రంగుల వేస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

సిపిఎం రాష్ట్ర మహాసభలకు ఏర్పాట్లు చురుగ్గా సాగుతున్నాయి. ఫిబ్రవరి 1,2,3 తేదీల్లో నెల్లూరు నగరంలో జరుగుతోన్న రాష్ట్ర మహాసభలు జిల్లా ప్రజలు, వివిధ జిల్లాల నుండి వచ్చే ప్రతినిధులకు గుర్తుండేలా ఆపార్టీ నాయకులు, కార్యకర్తలు ఏర్పాట్లు చేస్తున్నారు. నేటి నుంచి మూడు రోజుల పాటు సాగి సింహపురి సాంస్కృతికోత్సవాలకు ముత్తుకూరు గేట్ వద్ద ఏర్పాట్లు చేస్తున్నారు. ఇక్కడ భారీ వేదిక సిద్ధం చేస్తున్నారు. నగరమంతా గోడరాతలు, పోల్‌పోస్టర్లు దర్శనమిస్తున్నాయి. జిల్లా వ్యాపితంగా అన్ని పట్టణాలు, గ్రామాల్లో మహాసభల ప్రచారం ఊపందుకు ఉంది. బాలాజీనగర్‌లోని సిపిఎం జిల్లా కార్యాలయానికి రంగులు వేస్తున్నారు. కనకమహల్ సెంటర్‌లో ఉన్న దక్షణ భారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత పుచ్చపల్లి సుంరదయ్య విగ్రహం వద్ద సుందరీకరణ ఏర్పాట్లు చేస్తున్నారు. ఫౌండేషన్ చుట్టుపక్కలా ఆపార్టీ కార్యకర్తలు అందంగా తయారుచేసే పనిలో ఉన్నారు. ఫ్లెక్సీలు, హోర్డింగ్‌లు ఏర్పాట్లు చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. 30 తేది నాటికి నగరమంతా ఎరుపు మయం చేయడానికి ఆపార్టీ నేతలు జెండాలు, తొరణాలు, ఫ్లెక్సీలు తయారుచేస్తున్నారు.

సుందరయ్య విగ్రహం వద్ద సుందరీకరణ పనులు